



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## బీసీ రక్షణ చట్టానికి మెరుగులు

7

- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత






# గేమ్ ఛేంజర్ 'సంజీవని'

- జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్
- ఫార్మా రంగానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్
- మెడ్‌టెక్‌తో వైద్యపరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నాం
- డబులింజన్ ప్రభుత్వంతో వైద్య ఆరోగ్య రంగానికి ఊపు
- అమరావతిని సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం
- క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపు రావాలి
- వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధి కార్యక్రమాల
- ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.249 కోట్లతో 10 క్రిటికల్ కేర్ బ్లాకులు,

2



- 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీల ప్రారంభం
- పాల్గొన్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా

వైద్య ఆరోగ్య రంగంలో సంజీవని ప్రాజెక్టు గేమ్ ఛేంజర్‌గా మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేయనున్నామని ప్రకటించారు. విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాతో కలిసి వర్చువ ల్‌గా ప్రారంభించారు. సాంకేతికతను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభు త్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొ చ్చిందని తెలిపారు. అమరావతిని భవిష్యత్ సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలో క్వాంటం బయో వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి జాతీయ గుర్తింపు ఇవ్వాలని జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. అమరావతి గురించి లద్దాఖ్‌లోనూ చర్చించుకునే పరిస్థితి వచ్చిందని గుర్తుచేశారు.

## క్వాంటం బయో వ్యాలీకి

# కేంద్రం నుంచి సహకారం




4

- సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతాం
- జాతీయస్థాయిలో సంజీవని అమలును పరిశీలిస్తాం
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి
- సీఎం చంద్రబాబు సూచనలకు సానుకూల స్పందన
- వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు
- సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- ఏపీ సేఫ్ హ్యాండ్స్‌లో ఉందని ప్రశంసల వర్షం

అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో కేంద్రం నుంచి సహకారం అందిస్తామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. క్వాంటం బయో వ్యాలీకి గుర్తింపు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ అంశంపై చర్చించేందుకు కేంద్రం నుంచి సాంకేతిక బృందాన్ని అమరావతి కి పంపనున్నట్లు తెలిపారు. విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో సీఎం చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబోరేటరీలను ఆయన వర్చువల్‌గా ప్రారంభించి సభలో ప్రసంగించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు విషయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన బాగుందని, ఆయన చేసిన వివిధ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంజీవని కార్యక్రమంపైనా నడ్డా ప్రశంసలు కురిపించారు. దానిని జాతీయ స్థాయిలో అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమం త్రి చంద్రబాబు చూపుతున్న చిత్తశుద్ధిని అభినందించారు.

## రెండేళ్లలో ఐకానిక్ టవర్లు పూర్తికావాలి

- వేగం పెంచాలని మంత్రి నారాయణ ఆదేశం
- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష
- వారం అసెంబ్లీ భవనంలో కీలక పనులు
- మంత్రికి వివరించిన నిర్మాణ సంస్థ ప్రతినిధులు





రాజధాని అమరావతిలో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ రాయపూడిలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా అమరావతిలో నిర్మిస్తున్న ఐదు ఐకాని క్ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. ఐకానిక్ భవనాల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అసెంబ్లీ భవన నిర్మాణానికి సంబంధించి కీలకమైన స్పైర్ (ఎత్తైన శిఖరం) నిర్మాణ పనులను వారం రోజుల్లో ప్రారంభించనున్నట్లు నిర్మాణ సంస్థ ప్రతినిధులు మంత్రికి తెలిపారు.

## మట్టి గణపతులను ప్రతిష్ఠిద్దాం



నక్కపల్లిలో పోలీసు సిబ్బందికి హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా మట్టి వినాయకులను అందించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దామని పిలుపునిచ్చారు.

చైతన్యరథం



# 'సంజీవని' దేశానికే గేమ్ ఛేంజర్




- జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్
- ఫార్మా రంగానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్
- మెడ్‌టెక్‌తో వైద్యపరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నాం
- డబులింజన్ ప్రభుత్వంతో వైద్య ఆరోగ్య రంగానికి ఊపు
- అమరావతిని సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం
- క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపు అవసరం
- వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధి కార్యక్రమాల
- ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.249 కోట్లతో 10 క్రిటికల్ కేర్ బ్లాకులు,
- 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీల ప్రారంభం
- పాల్గొన్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా




విజయవాడ(చైతన్యరథం): వైద్య ఆరోగ్య రంగంలో సాంకేతిక తను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు సాగు తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంజీవని అమలు చేయనున్నామని, వైద్యరంగంలో ఇది గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని చెప్పారు. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావ తిలో ఏర్పాటు చేయబోతున్న క్వాంటం బయో వ్యాలీని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. శనివారం వైద్యారోగ్య శాఖకు చెందిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ మేరకు విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు సందర్శించి కొత్తగా నిర్మించిన బ్లాక్, ల్యాబరేటరీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను వారు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు లతో రాష్ట్రంలో 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయి. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపా యాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ వంటి కీలక వైద్యవిభాగాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం మరింత చేరువ కానుంది. అత్యా ధునిక వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందు లను తగ్గించేలా ఈ సదుపాయాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

### వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. దేశంలో మెడికల్ సీట్లను 51 వేల నుంచి రెండింతలకుపైగా పెంచారని వివరించారు. కొవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధి కేంద్రాల ద్వారా

(తరువాయి 3లో..)








# ‘సంజీవని’ దేశానికే గేమ్ ఛేంజర్

(2వ పేజీ తరువాయి..)

పేదలకు మందులు అందుతున్నాయని చెప్పారు. అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఫార్మా రంగాని కి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉందని, మెడ్‌టెక్ పార్కు ద్వారా వైద్యపరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వంట శాలను ఫార్మసీగా... ఆహారాన్నే ఔషధంగా భావించాలని సూచిం చారు. ఈ మేరకు ఆరోగ్య పద్ధతులను మార్చుకోవాలని చెప్పారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటి వాటిని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, యోగాభ్యాసంతో ఎనర్జీ లెవల్స్ పెరుగుతా యని పేర్కొన్నారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే సాంకేతి కతను అందిపు చ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించ వచ్చని తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి నిధులు కేటాయిస్తు న్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు.

**హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్ దిశగా అభివృద్ధి**


జేపీ నడ్డా నాయకత్వంలో దేశంలో ప్రతిఒక్కరి ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందన్న నమ్మకం ఉందన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కూడిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్లే ఇటువంటి అభివృద్ధి సాధ్యమ వుతోందని చెప్పారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు అన్ని రంగా ల్లోనూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటిని అందిస్తున్నామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని చెప్పారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తీసుకువచ్చామని గుర్తుచేశారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలకు ప్రజలు సహకరించి భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ‘హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్’ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

**భవిష్యత్ సాంకేతికతకు కేంద్రంగా అమరావతి**

సంప్రదాయ ఆరోగ్య విధానాలను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటే వైద్య ఆరోగ్య రంగంలో మరింత మెరుగైన సేవలు అందించగలం..సాంకేతికతను అన్ని రంగాల్లో విస్తృతంగా వినియోగిస్తే రాబోయే పదేళ్లలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించగలదని పేర్కొన్నారు. అమరావతిని భవిష్యత్ సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలో



క్వాంటం బయో వ్యాలీని ఏర్పాటు చేస్తున్నా మని, దీనికి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలోనే ప్రారంభం కానుందని తెలిపారు. అమరావతి గురించి లద్దాఖ్‌లోనూ చర్చించుకునే పరిస్థితి వచ్చిందని తెలిపా రు. అన్ని ప్రాంతాల్లో అమరావతికి గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుందని చెప్పారు. ఏఐ రంగంలో నిపుణులను తీర్చిదిద్దేం దుకు యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రజా ప్రతినిధులు కేశినేని శివనాథ్, బోండా ఉమ, సోము వీర్రాజు సహా వైద్యారోగ్య శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సహకారం




- సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతాం
- జాతీయస్థాయిలో సంజీవని అమలును పరిశీలిస్తాం
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి
- సీఎం చంద్రబాబు సూచనలకు సానుకూల స్పందన
- వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు
- ఏపీ సేఫ్ హ్యాండ్స్‌లో ఉందని ప్రశంసల వర్షం




విజయవాడ(చైతన్యరథం): అమరావతిలో ఏర్పాటు చేయను న్న క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించా లన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సానుకూలంగా స్పందించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటుకు కేంద్రం నుంచి సహకారం అందిస్తామని ప్రకటించారు.

ఈ అంశంపై చర్చించేందుకు కేంద్రం నుంచి సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపనున్నట్లు తెలిపారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన బాగుందని, ఆయన చేసిన వివిధ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. శనివారం విజయవాడలో వైద్యారోగ్య శాఖకు చెందిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న కేంద్రమంత్రి నడ్డా ఈ మేరకు ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా చేపడుతున్న సంజీవని కార్యక్రమంపైనా నడ్డా ప్రశంసలు కురిపించారు. సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని పేర్కొంటూ దాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు ముందస్తుగా వ్యాధులను గుర్తించడం, నివారణ, మెరుగైన చికిత్సతో పాటు అందుబాటు ధరల్లో వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేప డుతున్న కార్యక్రమాలకు కేంద్రం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

### చంద్రబాబు విజన్‌పై నడ్డా ప్రశంసలు

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ సురక్షిత మైన చేతుల్లో ఉందని..ఆయన విజన్, నిబద్ధత కలిగిన నాయకుడని జేపీ నడ్డా ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చంద్రబాబు పోషించిన పాత్ర ను మరువలేమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. వైద్యారోగ్య రంగానికి ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను ప్రశం సించారు. కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించవచ్చని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన వంటిల్లే ఫార్మసీ–ఆహారమే ఔషధం అనే విషయాన్ని తన ప్రసంగంలో వివిధ సందర్భాల్లో ప్రస్తావించారు. చంద్రబాబు చెప్పిన మాటలు నూటికి నూరు శాతం నిజమని కొనియాడారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇదే మూల సూత్రమని పేర్కొన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవన విధానం ద్వారా వ్యాధులను నివారించుకోవడంపై ప్రజల్లో అవగా హన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు చిత్తశుద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమం త్రి చంద్రబాబు చూపుతున్న చిత్తశుద్ధిని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అభినందించారు. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ–నీవా వంటి ప్రాజెక్టులను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సాగునీరు కీలకమ ని, నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా చేపడుతు న్న ప్రాజెక్టులు రాష్ట్ర ప్రగతికి దోహదపడతాయని పేర్కొన్నారు.

## ఆరోగ్యవంతమైన ఏపీకి ఎన్డీఏ సర్కార్ కృషి

**- కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు**

**- క్వాంటం బయో వ్యాలీకి సహకారంపై హర్షం**

అమరావతి(చైతన్యరథం): ఏపీ వ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను విజయ వాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో జరిగిన కార్యక్ర మంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. సీఎం చంద్రబా బుతో కలిసి వర్చువల్‌గా శనివారం ప్రారంభించారు. జేపీ నడ్డాకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఏపీకి రూ.647.51 కోట్లతో 24 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 26 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అత్యవసర వైద్యం, వ్యాధుల ముందస్తు గుర్తింపు కోసం నిధులు కేటాయించిన కేంద్రానికి ధన్యవాదాలు చెప్పారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్రం మద్దతు ప్రకటించడంతో త్వరలో ఏపీకి సాంకేతిక బృందం రానుందని వెల్లడించారు. ఏపీకి చెందిన 'సంజీవని' ఆరోగ్య పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసే అంశా న్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మార్గదర్శకత్వంలో ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ ఆరోగ్యవంతమైన ఏపీ కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.

## జేపీ నడ్డాతో సీఎం చంద్రబాబు చర్చలు





అమరావతి(చైతన్యరథం): కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి అమరా వతి వచ్చిన కేంద్ర మంత్రి నడ్డాను ఉదయం సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తమ నివాసానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు కాసేపు సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి దగ్గర క్రిటికల్ కేర్ బ్లాకులు, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను ఇరువురు వర్చువల్‌గా ప్రారంభించారు.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం





అమరావతి(చైతన్యరథం): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబును టీటీడీ ఆహ్వానించింది. ఈ మేరకు టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు మెంబర్లు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, జానకిదేవీ, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శనివారం సీఎంను కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ చైర్మన్, ఈవోలతో సీఎం చంద్రబాబు చర్చించారు.

చైతన్యరథం






# విద్యార్థుల కేరింతలు..

## - సీఎం చంద్రబాబు చిరునవ్వులు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను సీఎం చంద్రబాబు, కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సీఎం వేదికపైకి రాగానే వైద్య విద్యార్థులు, సభికులు పెద్దఎత్తున హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ప్రసంగం సందర్భంగా అడుగడుగునా చప్పట్లతో కళావేదిక మార్మోగింది. సీఎం చంద్రబాబు కూడా అంతే ఉత్సాహంతో స్పం దించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమరావతి, సంజీవని ప్రాజెక్టు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ప్రస్తావించిన ప్రతి సంద ర్భంలోనూ హర్షధ్వానాలు తెలిపారు. కేంద్రమంత్రి నడ్డా ప్రసంగం సందర్భంలోనూ భారత్ మాతాకీ జై, జై బాబు అని నినాదాలు చేయడంతో చంద్రబాబు వారికి చేయి చూపిస్తూ నవ్వారు. సభ ముగిసిన తర్వాత వేదిక మీద నుంచే కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం చంద్రబాబు సెల్ఫీ తీసుకున్నారు.







# పౌల్ట్రీ రైతుల సంక్షేమానికి పెద్దపీట

- రూ.657 కోట్ల ప్యాకేజీతో పౌల్ట్రీ రంగం బలోపేతం
- నూతన పాలసీకి ప్రభుత్వ ఆమోదం, వేగంగా అమలు చేస్తాం
- ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లు
- ఆధునిక పౌల్ట్రీ ఫారాలకు భారీ ప్రోత్సాహకాలు
- మొక్కజొన్న ధరల నియంత్రణకు ప్రత్యామ్నాయాలపై దృష్టి
- పౌల్ట్రీ అసోసియేషన్ సభ్యులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పౌల్ట్రీ రైతులకు అండగా నిలిచేందుకు ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29కు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పాలసీకి ఆమోదం తెలిపిన సందర్భంగా పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం విజయవాడలోని కార్యాలయంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలసీని త్వరితగతిన అమల్లోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పౌల్ట్రీ రంగానికి ఊతం అందించడంతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం, ఉత్పాదకతను పెంచడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా పాలసీని రూపొందించినట్లు తెలిపారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.657 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిందని వివరించారు. ఇందులో ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన ప్రోత్సాహకాల కోసం రూ.209 కోట్లు, ఇండస్ట్రియల్ పాలసీ కింద రూ.152.18 కోట్లు, పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేయనున్న కార్యక్రమాలకు రూ.296 కోట్లు కేటాయించనున్నారు. కోళ్ల ఫారాలు, హేచరీల మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకునే రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నామని, ఇందుకోసం మూడేళ్ల కాలానికి రూ.72 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పౌల్ట్రీ రైతుల విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు లో-టెన్షన్ కోళ్ల ఫారాలకు యూనిట్‌కు రూ.3.75, ఫీడ్ మిక్సింగ్ యూనిట్లకు యూనిట్‌కు రూ.4.75 చొప్పున టారిఫ్‌ను క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ (ఈసీ) పౌల్ట్రీ షెడ్లకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు క్యాపిటల్ సబ్సిడీ అందించనున్నామన్నారు. ఇప్పటికే ఉన్న పౌల్ట్రీ షెడ్లను ఆధునీకరించేందుకు కూడా 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు సబ్సిడీ అందించేలా ప్రతిపాదించాం. అర్హత కలిగిన ఈసీ పౌల్ట్రీ ఫారాలకు టర్మ్ లోన్లపై వడ్డీ సబ్సిడీతో పాటు విద్యుత్ చార్జీలపై యూనిట్‌కు రూ.2 వరకు, సంవత్సరానికి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు, మూడు సంవత్సరాల పాటు విద్యుత్ టారిఫ్ సబ్సిడీ అందించనున్నాం. అలాగే నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద అర్హత కలిగిన ప్రాజెక్టులకు 50 శాతం వరకు క్యాపిటల్ సబ్సిడీ, గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు అందించే అవకాశం కల్పించాం అని మంత్రి తెలిపారు.

**పెరటి పౌల్ట్రీకి ప్రాధాన్యత**

గ్రామీణ మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయం కల్పించేందుకు పెరటికోళ్ల పెంపకం (బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ)కి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సెర్ప్, డీఆర్‌డీఏల ఆధ్వర్యంలో మహిళలకు 30-45 రోజుల శిక్షణ, వ్యాక్సినేషన్, కోడిపిల్లల సరఫరా వంటి సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు.

పౌల్ట్రీ ఉత్పత్తులకు విలువ జోడించి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు పీపీపీ విధానంలో ఎగ్, చికెన్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామని, ముఖ్యంగా చిత్తూరు, విజయవాడ, విశాఖపట్నం నగరాలను కేంద్రాలుగా చేసుకుని చికెన్ ప్రాసెసింగ్ ప్లాంట్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి గతంలో ఉన్న డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ చార్జీల నుంచి పూర్తి మినహాయింపు కల్పించి, మున్సిపాలిటీలు, అర్బన్ అథారిటీల పరిధిలో గ్రామ పంచాయతీలకు సమానమైన తక్కువ ఫీజులతో అనుమతులు పొందేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మొక్కజొన్న ధరల పెరుగుదల కూడా ఒకటని పేర్కొన్న మంత్రి, ఫీడ్ వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నూక బియ్యాన్ని పౌల్ట్రీ ఫారాలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పౌల్ట్రీ రైతులు, పరిశ్రమ ప్రతినిధులు, సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్ర పౌల్ట్రీ రంగాన్ని దేశంలోనే మరింత అభివృద్ధి చెందిన రంగంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# అబద్ధాలే వైసీపీ ఎజెండా

- బహిరంగ వేదికలపై ఆ పార్టీ నేతల మాటలే నిదర్శనం
- స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరిపిన ఘనత చంద్రబాబుదే
- కొడాలి నాని నోటి దురుసుకు ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మారలేదు
- బియ్యం దొంగ పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలి
- మంత్రి లోకేష్‌పై మాట్లాడే అర్హత వారికి లేదు
- జగన్ బెయిల్ కోసం కాంగ్రెస్ నేతల కాళ్లు పట్టుకోలేదా?
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్



అమరావతి (చైతన్యరథం): అబద్ధాలే వైసీపీ ఎజెండా అనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు బహిరంగ వేదికలపైనే అంగీకరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల్లో గుడివాడ ప్రజలు కొడాలి నాని అహంకారానికి, నోటి దురుసుతనానికి తిరుగులేని తీర్పు ఇచ్చినా ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడం బాధాకరమని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు ఎన్నికల్లో కలిపి గుడివాడ ప్రజలు నానిని 57,300 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే.. 2024 ఎన్నికల్లో ఏకంగా 53,000 ఓట్లతో ఓడించడానికి కారణం ఆయన నోటి దురుసుతనమేనని ధ్వజమెత్తారు. 2019లో ఓడిన చోటే 91,500 ఓట్ల మెజారిటీతో గెలిచిన చరిత్ర నారా లోకేష్‌ది అయితే.. 53 వేల ఓట్లతో చిత్తుగా ఓడి కౌంటింగ్ హాల్ నుండి పారిపోయిన చరిత్ర కొడాలి నానిది అని దుయ్యబట్టారు. కిడ్నాప్, క్యాసినో, పేదల బియ్యంతో వ్యాపారం చేసిన వాళ్లకు నారా లోకేష్ పేరు పలికే అర్హత లేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు పాలనలో అసలు స్థానిక సంస్థల ఎన్నికలే జరగలేదంటూ కొడాలి నాని నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పారన్నారు. చంద్రబాబు హయాంలో అనేక సార్లు స్థానిక సంస్థలు జరిగాయని గుర్తు చేశారు. మనిషికి ఒక మాట గొడ్డుకి ఒక దెబ్బ అంటాం. వైసీపీ నాయకుల ఆగడాలను చూసే ప్రజలు ఓటుతో దెబ్బ కొట్టారు. అయినా వాళ్ల తీరు మారలేదని రాజేష్ విమర్శించారు.

**చరిత్ర మరిచి అవాకులు**

చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీని ఎదుర్కోవడానికి అబద్ధాలు ఆడితే తప్పు లేదనే విధంగా వైసీపీ నాయకులు బహిరంగ వేదికలపై మాట్లాడుతున్నారు. అబద్ధాలు ఆడటమే వారి ఎజెండా అని చెప్పకనే చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి కొద్ది నెలల ముందే అంటే 1995 మార్చిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అదే ఏడాది జూలై రెండవ తేదీన పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే నాటికే స్థానిక సంస్థల ఎన్నికలన్నీ జరిగిపోయాయి. 1999 లో రెండోసారి చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన హయాంలోనే 2001లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. 2014లో మరొకసారి విభజిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2014 మే 4వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మే 16వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. జూన్ 7 తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ దానికన్నా కొన్ని నెలల ముందుగానే మార్చి 30, ఏప్రిల్ 6 తేదీల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలు కూడా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకి మూడు రోజుల ముందు అంటే మే 12, 13 తేదీల్లో వెల్లడయ్యాయి. అంటే చంద్రబాబు నాయుడు విభజిత రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే నాటికే స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయి. 2024 జూన్ 12 ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకి రంగం సిద్ధం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే వైసీపీ మాజీ మంత్రులు చరిత్రను వక్రీకరించి మాట్లాడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలంటే వైసీపీ నాయకులకు భయం పుడుతోంది. అందుకే కేసులు పేరుతో అడ్డుకోవాలని చూస్తున్నారని రాజేష్ విమర్శించారు.

**పేదల బియ్యం దొంగ పేర్నికి ఆ అర్హత ఉందా?**

పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారు. మంత్రి లోకేష్ ఇప్పటికే చాలా సార్లు సవాల్ విసిరినా జగన్మోహన్ రెడ్డి చర్చకు రాలేకపోయారు. డీఎస్సీపై వచ్చిన ప్రతీ ఆరోపణలకు ఐఏఎస్ అధికారులు ఇప్పటికే సమాధానం చెప్పారు. లోకేష్ పేరు పలికే అర్హత కూడా వైసీపీ నాయకుడు పేర్ని నానికి లేదు. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డు పెట్టుకుని పేర్ని నాని రేషన్ బియ్యం కుంభకోణానికి పాల్పడ్డారు. 387 టన్నుల పేదల బియ్యం మాయం చేశారు. ఇందుకు జరిమానాగా రూ.కోటి 70 లక్షల రూపాయల డీడీ కూడా చెల్లించుకున్నారని రాజేష్ ధ్వజమెత్తారు.

**జగన్ బెయిల్ కోసం కాంగ్రెస్ కాళ్లపై పడలేదా?**

పదవీ కాంక్ష లేదని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి 2009 తర్వాత జరిగిన పరిణామాల్లో ఎందుకు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారు. 2004లో కడప ఎంపీ టికెట్ కోసం వైఎస్ వివేకానంద రెడ్డిపై ఎందుకు దాడి చేశారు. అక్రమాస్తుల కేసుల్లో జైలులో ఉన్నప్పుడు బెయిల్ కోసం కాంగ్రెస్ పెద్దలతో బేరాలు ఆడుకుని వాళ్ల కాళ్లపై ఎందుకు పడ్డారు. ఎన్డీయే కూటమి బలం చూసే జగన్మోహన్ రెడ్డి ఇవాళ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు వచ్చి అబద్ధాలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టారు. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా వాళ్లను మోసం చేశారు.

2019 ఎన్నికల్లో ఓడిన చోటే 92వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన చరిత్ర లోకేష్‌ది. సొంత నియోజక వర్గంలో 53 ఓట్లతో ఓడిపోయి కౌంటింగ్ కేంద్రం నుంచి పారిపోయిన చరిత్ర కొడాలి నానిది. ఇళ్లపట్టాలు అమ్ముకుని, మట్టి మాఫియాతో దోపిడీ చేసిన వల్లభనేని వంశీ అరెస్టు అయ్యారు. క్యాసినో, బెట్టింగ్ తో యువత జీవితాలను కొడాలి నాని నాశనం చేశారు. వీళ్లు చేసిన అరాచకాలకు త్వరలోనే చట్టపరమైన చర్యలు ఉంటాయని రాజేష్ స్పష్టం చేశారు.

# బీసీల ఆత్మగౌరవం పెంచేలా చంద్రబాబు పాలన

- బీసీ రక్షణ చట్టానికి మెరుగులు
- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం
- గొడ్డలి పార్టీ హయాంలో బీసీ రిజర్వేషన్ల కుదింపు
- 2 ఏళ్ల కూటమి పాలనలో 90 శాతం హామీల అమలు
- చంద్రబాబు పాలనతో ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఉద్ఘాటన
- విజయవాడలో బీసీ రక్షణ చట్టంపై అవగాహ సదస్సు, పాల్గొన్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు





విజయవాడ (చైతన్యరథం): బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారని, కూటమి నాయకులు, కార్యకర్తలు గర్వంతో తలెత్తుకుని ప్రజల్లోకి వెళుతున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో తమదే విజయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని స్పష్టంచేశారు. జగన్ లో మరో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. కోర్టుల్లో నిలబడేలా బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో వివిధ బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో శనివారం బీసీ రక్షణ చట్టంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీలంటేనే టీడీపీ అని స్పష్టంచేశారు. బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగుతోందన్నారు. గత ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోర్టుల్లో బలంగా నిలబడేలా ఈ చట్టానికి తుదిమెరుగులు దిద్దుతున్నామన్నారు. దీనిలో భాగంగా మంత్రివర్గ ఉప సంఘంతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశాలు నిర్వహించామన్నారు. బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. జిల్లాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామని, రెండు నెలల్లో కేసుల దర్యాప్తు పూర్తి చేసేలా నిబంధనలు రూపొందించామని తెలిపారు. ఇప్పుడు 156 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేషన్ల చైర్మన్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు.

### 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం...

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని మంత్రి సవిత స్పష్టం చేశారు. 19987 అన్న ఎన్టీఆర్ తొలిసారిగా బీసీలకు రిజర్వేషన్లకు అమలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారన్నారు. గొడ్డలి పార్టీ చర్యతో బీసీలకు రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మరోసారి 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు.

### ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నాం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో అత్యధికంగా బీసీలే లబ్ధిపొందుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు ఒకవైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజల్లోకి ధైర్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వెళ్లేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కొనియాడారు. త్వరలో ఆదరణ 3.0ను అమలు చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

### జగన్ కు ఓటమి భయం

సీఎం చంద్రబాబు పాలనపై ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోందని మంత్రి సవిత తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానిదే విజయమని ధీమా వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీసీ కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు.

బీసీ రక్షణ చట్టంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, మంత్రి సవితకు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవితకు ఘనంగా సత్కరించారు. అంతకు ముందు మంత్రి సవిత... అన్న ఎన్టీఆర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, పలు బీసీ సంక్షేమ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, నందం అబద్ధయ్య, పేరేపి ఈశ్వరరావు, నర్సింహాయాదవ్, మల్లెల ఈశ్వర్, దేవేంద్రప్ప, చిలకలపూడి పాపారావు, కొల్లు పెద్ది రాజు, సీఆర్ రాజన్, రుద్రకోటి సదాశివ, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా నాని.. హద్దుదాటితే బుద్ధి చెబుతాం

- క్యాసినో నడుపుకునే నీకు మంత్రి లోకేష్ గురించి మాట్లాడే అర్హత ఉందా
- ఏడో తరగతి ఫెయిలై, లారీ క్లీనర్‌గా పనిచేసిన చరిత్ర నీది
- స్టాన్‌ఫోర్డ్‌లో అత్యున్నత విద్య లోకేష్‌ది
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



అమరావతి (చైతన్యరథం): క్యాసినోలు నడుపుకునే గుట్కా కొడాలి నానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే కనీస అర్హత, స్థాయి లేవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...చదువు సంస్కారం లేని కొడాలి నాని ఏడో తరగతి ఫెయిలై, లారీ క్లీనర్‌గా పనిచేసిన చరిత్ర కలిగిన వ్యక్తి అని ఎద్దేవా చేశారు. ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య చదివిన లోకేష్‌పై నోటికొచ్చినట్లు ఏకవచనంతో పిచ్చి కూతలు కూస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన రాజకీయ భిక్షతో ఎమ్మెల్యే అయిన విషయాన్ని మరిచిపోయి, వెన్నుపోటు పొడిచి సైకో జగన్ పంచన చేరి బూతుల పంచాంగం అందుకున్నారని మండిపడ్డారు.

ప్రజల సమస్యలపై నిలదీసే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని, సభకు రాకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కుంటూ ప్రెస్ మీట్లు పెట్టి అవాకులు చెవాకులు పేలడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని జగన్ కోసం వకాల్తా పుచ్చుకుని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క సమీక్ష నిర్వహించని చేతకాని మంత్రులు నేడు నీతులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు దావోస్ వెళ్లిన వైసీపీ కోడిగుడ్డు మంత్రులు, చిడతల బ్యాచ్ చలికి తట్టుకోలేక హోటల్ గదుల్లో దుప్పట్లు కప్పుకుని పడుకున్నారని ఎద్దేవా చేశారు. అదే నారా లోకేష్ దావోస్ పర్యటన ద్వారా గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించి రూ.1.50 లక్షల కోట్లు, రిలయన్స్ ద్వారా రూ. 2 లక్షల కోట్లతో పాటు ఐటీ శాఖకు దాదాపు రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు.

### దోపిడీదొంగలు వంశీ, పేర్ని నాని

పందికొక్కుల్లా నియోజకవర్గాలను కొల్లగొట్టిన వల్లభనేని వంశీ, పేర్ని నాని లాంటి దోపిడీదారులు గుట్కా నానికి నిజాయితీపరులుగా కనిపిస్తున్నారని సుభాష్ దుయ్యబట్టారు. లారీ క్లీనర్‌గా పనిచేసిన అనుభవంతో మట్టి తోలితే రూ.1,200, ఇసుక తోలితే రూ. 10,000 వస్తుందనే దోపిడీ లెక్కలు కొడాలి నానికి బాగా తెలుసని, అందుకే ఆ దోపిడీ ముఠాకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు సంపూర్ణ మద్యపాన నిషేధం, ఏటా జాబ్ క్యాలెండర్, అమ్మఒడి ప్రతి బిడ్డకూ వర్తింపు, ప్రత్యేక హోదా, సన్నబియ్యం, వారంలో సీపీఎస్ రద్దు వంటివన్నీ పచ్చి అబద్ధాలుగా మిగిలిపోయాయని గుర్తుచేశారు. మంచి చేస్తేనే ఓటు వేయండి అని ప్రచారం చేసుకున్న జగన్‌కు ప్రజలు 11 సీట్లు ఇచ్చి దేశంలోనే అత్యంత ఘోరమైన పరాభవాన్ని మిగిల్చారని మంత్రి వాసంశెట్టి గుర్తుచేశారు.

### బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు

బీసీల రిజర్వేషన్ల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి అసలే లేదని మంత్రి తేల్చిచెప్పారు. 2013లో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సుప్రీంకోర్టులో సమర్థవంతంగా న్యాయపోరాటం చేసి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు నిలబెట్టారని వివరించారు. అయితే 2022లో వైసీపీ ప్రభుత్వ అశ్రద్ధ, చేతగానితనం వల్లే బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి పడిపోయాయని, తమ అనుకూల సంక్షేమ సంఘాల ద్వారా కోర్టులో పిటిషన్లు వేయించి 16 వేలకు పైగా స్థానిక సంస్థల పదవులను బీసీలు కోల్పోయేలా చేసిన ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కోర్టుల్లో బీసీల తరఫున సమర్థంగా వాదించకుండా రిజర్వేషన్లను గాలికొదిలేసిన వైసీపీ, నేడు కోర్టులకు వెళ్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు.

### హద్దులు దాటితే గట్టిగా బుద్ధి చెబుతాం

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ డీఎస్సీని అడ్డుకోవడానికి హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లిన వైసీపీకి న్యాయస్థానాలు మొట్టికాయలు వేసినా బుద్ధి రాలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వని జగన్ బ్యాచ్, నేడు ప్రతిభావంతులకు ఉద్యోగాలు వస్తుంటే విషం కక్కుతోందన్నారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వం మరో మూడు డీఎస్సీలను విజయవంతంగా నిర్వహించబోతోందని స్పష్టం చేశారు. కొడాలి నాని ఇప్పటికైనా తన దురద నాలుకను అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, హద్దులు దాటి బూతులు మాట్లాడితే అదే రీతిలో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా హెచ్చరించారు.

## సీఎం చంద్రబాబు హయాంలో...

# సమర్థవంతంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్!

- జగన్ హయాంలో మాటలే తప్ప చేతలు శూన్యం
- వైసీపీ పాలనలో బడ్జెట్‌లో కేటాయింపులు.. రైతులకు మాత్రం మొండిచేయి
- ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ.1,475 కోట్లు.. రూ.7,700 చేసినట్లు గొప్పలు
- కూటమి ప్రభుత్వంలో ధరలు పడిపోతే వెంటనే సాయం
- గత ఏడాది వివిధ పంటలకు రూ.800 కోట్ల వరకు ధరల లోటు సర్దుబాటు
- ఈ ఏడాది తోతాపురి రైతులకు కిలోకు రూ.4, పొగాకు రైతులకు కిలోకు రూ.10 అందించాం
- రైతు పంటకు ధర లేకపోతే ప్రభుత్వం అండ.. ఇదే కూటమి మార్కెట్ ఇంటర్వెన్షన్ విధానం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రైతు పండించిన పంటకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కంటే తక్కువ ధర లభించి నష్టపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు, అండగా నిలిచి ధరకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకునేలా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌ని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసి చూపిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్



పేరుతో పెద్దగా ప్రయోజనం కల్పించకపోయినా, భారీగా నిధులు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకున్నారని మంత్రి విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయింపులు చూపించడం, వాస్తవంగా రైతులకు నిధులు అందించడం మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఎద్దేవా చేశారు. రైతుల పంటలకు ధరలు పడిపోయినప్పుడు జగన్ ప్రభుత్వం ఎక్కడ ఉంది? రైతులకు ఎంత సాయం చేసింది? అని మంత్రి ప్రశ్నించారు.

### 2025-26లో రూ.800 కోట్లు

2025-26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేసిందని మంత్రి తెలిపారు. వివిధ పంటలకు మద్దతు ధరల కోసం సుమారు రూ.800 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా పొగాకు – రూ.271 కోట్లు, మామిడి – రూ.261 కోట్లు, ఉల్లి – రూ.125 కోట్లు, కోకో – రూ.14 కోట్లు, టమాటా – రూ.12 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు. ఈ ఏడాది కూడా తోతాపూరి మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామని వెల్లడించారు. మార్కెట్‌లో తోతాపురి మామిడి ధరలు పడిపోవడంతో రైతులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం కిలోకు రూ.4 చొప్పున ధర లోటు భర్తీ చేసిందని మంత్రి తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల్లోని రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని చెప్పారు. మొత్తం 7.03 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తికి కిలోకు రూ.4 చొప్పున ధర లోటు చెల్లింపు చేసినట్లు మంత్రి వివరించారు. ఆఫ్-స్టైల్, లో-గ్రేడ్ పొగాకు రకాలను సాగు చేస్తున్న రైతులను ఆదుకునేందుకు కిలోకు రూ.10 చొప్పున ప్రోత్సాహకం అందించామని మంత్రి తెలిపారు. మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న వేలాది మంది పొగాకు రైతులకు ఈ నిర్ణయం గణనీయమైన ఆర్థిక ప్రయోజనం కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

### రైతులను గాలికొదిలేసిన వైసీపీ

రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప, పంటలకు ధరలు పడిపోయినప్పుడు వారికి అండగా నిలిచిన దాఖలాలు ఆ ప్రభుత్వానికి లేవని విమర్శించారు. 2020లో మార్కెట్ ధర సుమారు రూ.12,000గా ఉన్నప్పటికీ కేవలం రూ.7,000 మద్దతు ధర ప్రకటించి, దానిని అమలు చేయడానికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. రైతులకు నిజంగా ఎంత సాయం చేశారో చెప్పకుండా, కాగితాలపై భారీ మొత్తాలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు రూ.2,140 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు చూపించి, వాస్తవంగా కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. అయితే రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకోవడం వైసీపీ ప్రభుత్వ అసమర్థతకు, రైతుల పట్ల దాని నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 2025-2026 ఏడాదిలోనే రూ.800 కోట్లకు పైగా రైతులకు ఖర్చు చేసామని తెలిపారు.

### రైతు సంక్షేమమే ధ్యేయం

వైసీపీ ప్రభుత్వం రైతులను మాటలతో మోసం చేస్తే.. కూటమి ప్రభుత్వం చేతల్లో అండగా నిలుస్తోంది. వైసీపీ హయాంలో కాగితాలపై కేటాయింపులు, ప్రచారంలో వేల కోట్లు.. కూటమి ప్రభుత్వంలో రైతుల ఖాతాల్లోకి వాస్తవంగా సాయం. ఇదే రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పంట ధరలు పడిపోయిన ప్రతిసారీ రైతు మార్కెట్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి లేకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి తెలిపారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, అవసరమైన సమయంలో ప్రభుత్వమే మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతును ఆదుకోవడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు. రైతు కష్టపడి పండించిన పంటకు ధర రాకుండా పోతే కూటమి ప్రభుత్వం చూస్తూ చేతులు ముడుచుకుని కూర్చోదు. రైతు నష్టపోకుండా అవసరమైన ప్రతి సందర్భంలో మార్కెట్‌లో జోక్యం చేసుకుంటాం. నిధులు అవసరమైతే మరిన్ని నిధులు సమకూరుస్తాం. రైతు సంక్షేమమే మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలోనే ఆదర్శంగా పాలకొల్లును తీర్చిదిద్దుదాం

- రెండేళ్లలో రూ.1170 కోట్ల నిధులు తీసుకొచ్చా
- అభివృద్ధి, సంక్షేమంలో అందరూ భాగస్వాములు కావాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు
- నియోజకవర్గస్థాయిలో అధికారులు, కూటమి శ్రేణుల సమావేశం

పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా, అగ్రగామిగా నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ గత రెండేళ్లలో పాలకొల్లు నియోజకవర్గానికి రూ.1170 కోట్ల నిధులు తీసుకొచ్చామని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇంత పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చానంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ల సహకారమే అన్నారు .

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో శనివారం నియోజకవర్గ స్థాయిలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా, రెవెన్యూ డివిజన్, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఉద్యోగులు, కూటమి ముఖ్య నాయకులతో మంత్రి నిమ్మల మాట్లాడారు. నియోజకవర్గంలో పూర్తయిన, పురోగతిలో ఉన్న, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వంపై, తనపై విశ్వాసంతో ఆశీర్వదించి బాధ్యతలు అప్పగించారని, ఆ నమ్మకానికి తగ్గట్టుగా ప్రజా రుణం తీర్చుకునేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిజాయితీ, పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతి పని ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించేలా ఉండాలని, ఫలితాలు స్పష్టంగా కనిపించాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడం ప్రభుత్వ




లక్ష్యమని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

కూటమి నాయకులు ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రజలకు తెలియజేయడం కూడా ముఖ్య బాధ్యతేనని చెప్పారు. అప్పుడే ప్రభుత్వ పనితీరు మరింత మందికి చేరుతుందని అభిప్రాయపడ్డారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించిన మంత్రి, పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పలు శాఖల్లో పనుల్లో జాప్యంపై అధికారులను ప్రశ్నించి, కారణాలు తెలుసుకుని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా పాలకొల్లు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నర్సాపురం డీఎస్పీ సుధాకర్, ఇరిగేషన్ (ధవళేశ్వరం) ఎస్ఈ శ్రీనివాసరావు, మోహన్ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉషారాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ విజయరత్నం, డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ, డీఎం అండ్ హెచ్‌వో భరత లక్ష్మి, డీఆర్ డీఏ పీడీ వేణుగోపాల్, మెప్మా పీడీ హెప్సీ బా, తదితరులు పాల్గొన్నారు.

### గొడ్డలి పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు.

ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా అభివృద్ధిని, ప్రజలను పట్టించుకోలేని గొడ్డలి పార్టీకి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సమీక్ష అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు స్వలాభం కోసం మాత్రమే పదవులు అనుభవించారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ విధ్వంసంతో పాలన సాగించిందని, నేడు కూటమి ప్రభుత్వం వికాసం వైపు పరుగులు పెడుతోందన్నారు. గత గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రంతోపాటు పాలకొల్లు నియోజకవర్గం కూడా 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ధ్వంసమైన అభివృద్ధి పనులను గాడిలో పెడుతూ పెద్ద ఎత్తున అన్ని శాఖల వారీగా నిధులు తీసుకువచ్చానని మంత్రి రామానాయుడు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ శాఖకు సంబంధించి ఐదు సబ్‌స్టేషన్లను తీసుకువస్తే గొడ్డలి పార్టీ ఐదేళ్లలో ఒక్కటి కూడా తీసుకురాలేదన్నారు. ఈ రెండేళ్లలో మరో నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణంతో పాటు లంకలకోడేరులో 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు జరిగి స్థల సేకరణ దశలో ఉందన్నారు. ఇరిగేషన్ శాఖ పరంగా రైతులకు మేలు జరిగేలా పంట కాలువలు, డ్రైన్ల పనులతో పాటు పుంత రహదారులు అభివృద్ధికి మొత్తంగా రూ.218 కోట్లు వెచ్చించామని, గత ప్రభుత్వంలో తట్ట మట్టి పని కూడా నోచుకోలేదన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరంగా రూ.90 కోట్లు, టూరిజం ఐదు కోట్లు, దేవాదాయ శాఖ రూ.11 కోట్లు, ఆర్ అండ్ బి రూ.84 కోట్లు , పబ్లిక్ హెల్త్ రూ.18 కోట్లు , పంచాయతీరాజ్ రూ.66 కోట్లు, ఆర్డబ్ల్యూఎస్ రూ.296 కోట్లు ఇలా అన్ని శాఖల పరంగా మరిన్ని నిధులు తీసుకువచ్చానన్నారు. ప్రభుత్వ నిధులే కాకుండా తనకున్న పరిచయాల వలన పెద్ద కంపెనీలు, ఏజెన్సీల నుంచి సీఎస్ఆర్ నిధులను కూడా తీసుకువచ్చినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

# పంచాయతీ సొమ్ము దోచేసిన వైసీపీ మాజీ సర్పంచ్ కుమారుడు

- **12.5 సెంట్ల స్థలం కోసం రౌడీ మూకలతో దాడి**
- **దొంగ వీలునామాతో భూమి కబ్జా**
- **వందేళ్ల నాటి నివాసాలు నిషేధిత జాబితాలోకి**
- **40 ఏళ్ల జంబులాంబ ఆలయం ఆక్రమణకు యత్నం**
- **టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల ఫిర్యాదులు**
- **అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల నుంచి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్ అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామానికి చెందిన రాంబాబు అర్జీ ఇస్తూ.. తమ గ్రామ వైసీపీ మాజీ సర్పంచ్ కుమారుడు గత ప్రభుత్వ హయాంలో భారీ అవినీతికి పాల్పడ్డారరని ఫిర్యాదు చేశారు. గ్రామంలోని విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, పాత పంచాయతీ భవనాలకు సంబంధించిన నిర్మాణ సామగ్రిని అక్రమంగా విక్రయించడం, అనుమతులు లేని నిర్మాణాలు, చట్టవిరుద్ధ రిజిస్ట్రేషన్ల ద్వారా సుమారు రూ.10 కోట్ల ప్రజాధనాన్ని కాజేశారు. ఐదేళ్ల కాలంలో అధికార బలంతో ఈ దోపిడీకి పాల్పడ్డారు. వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని అభ్యర్థించారు.

కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చిన్నగొల్లపాలెం గ్రామానికి చెందిన దావీదు రాజు విజ్ఞప్తి చేస్తూ..పూర్వీకుల నుంచి సంక్రమించిన భూముల పంపకాల్లో భాగంగా కొనుగోలు చేసిన సుమారు 12.5 సెంట్ల స్థలం హద్దుల విషయంలో వివాదం నెలకొందన్నారు. తను ఇల్లు నిర్మించుకునే స్థలంలో రోడ్డు పేరుతో ఆక్రమణకు యత్నించి, అక్కడున్న కొబ్బరి చెట్లను కొందరు వ్యక్తులు నరికేశారు. ఈ ఆక్రమణను ప్రశ్నించినందుకు రౌడీలను రప్పించి తనతో పాటు మరో మహిళ కొప్పాడ జయలక్ష్మిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. తల పగలగొట్టి, తీవ్రంగా గాయపరిచి కొన ఊపిరితో వదిలివెళ్లారు. గత 30 ఏళ్లుగా ఆంజనేయస్వామి, కనకదుర్గమ్మ పూజలు చేస్తున్నానని, సనాతన ధర్మాన్ని, హిందూ గ్రంథాలను గౌరవిస్తూ పూజలు చేస్తున్నాననే కక్షతో తనపై తప్పుడు కేసులు బనాయిస్తూ, ఆస్తులను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన కొప్పాక ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ..కుటుంబ తాత్కాలిక భాగపంపిణీ ప్రకారం చింతలపూడి శివారు కసుకర్రు గ్రామ పరిధిలోని సర్వే నెం. 111/2 (60 సెంట్లు), 111/3 (62 సెంట్లు), 112/7 (1 ఎకరం)లలో కలిపి మొత్తం 2.22 ఎకరాల భూమి తనకు దక్కిందన్నారు. ఈ భూమిని 2014 నుంచి సాగు చేసుకుంటున్నాను. తమ పూర్వీకుల ఆస్తుల పంపకాలపై బాపట్లలోని 6వ అదనపు జిల్లా కోర్టులో దావా విచారణలో ఉంది. కోర్టులో వివాదం నడుస్తుండగానే, ఇతర అన్నదమ్ములకు సమాచారం లేకుండా పెద్దన్న కొప్పాక వీరయ్య తమ వృద్ధ తల్లి రాధమ్మ పేరుతో 07-10-2020న దొంగ వీలునామా సృష్టించారు. ఆ వీలునామాను అడ్డుపెట్టుకుని తన వాటా భూమితో కలిపి మొత్తం 4.66 ఎకరాలను ఆయన పేరున రాయించుకున్నారు. గతంలో (2023లో) పంటను అక్రమంగా తరలించినందుకు వీరయ్యపై పొన్నూరు రూరల్ పీఎస్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి ఆ భూమి బీడుగానే ఉంది. కాగా, ది. 10-08-2026న వీరయ్య ప్రోద్బలంతో కొందరు వ్యక్తులు ఆ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి పనులు చేపట్టగా అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించాను. ఈ అక్రమ ఆక్రమణపై ది. 17-08-2026న గుంటూరు జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించాను. సమస్య పరిష్కారానికి ఇచ్చిన 75 రోజుల వ్యవధిని ఆసరాగా చేసుకుని, ఆ భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకునేందుకు వీరయ్య యత్నిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన దుర్గప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ..పట్టణ పరిధిలోని పాత ఆర్.ఎస్. నెంబర్ 700 (నూతన సర్వే నెంబర్లు 455/1ఏ, 455/1 బీ, 455/2) పరిధిలో దాదాపు 27.95 ఎకరాల విస్తీర్ణంతో భూమి ఉందన్నారు. ఈ ప్రాంతంలో దొమ్మేటి వారి వీధి, గోకల సెంటర్, సుబ్బారాయుడు చెరువు ప్రాంతం, సూర్యానగర్ వంటి కీలక నివాస ప్రాంతాలు ఉన్నాయి. గత 50 నుండి 100 సంవత్సరాలుగా సుమారు 500 కుటుంబాలు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుని ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు నిర్మించుకున్నారు. ఇక్కడే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం, రామాలయం, మున్సిపల్ పార్కుతో పాటు మున్సిపల్ కమిషనర్ అధికారిక నివాసం కూడా ఉన్నాయి. బ్యాంకు రుణాలు పొంది, మున్సిపాలిటీ అనుమతులతో నిర్మాణాలు చేపట్టి క్రమం తప్పకుండా ఆస్తి పన్నులు చెల్లిస్తున్నాం. 1931లో రెవెన్యూ 'ఎ' రిజిస్టర్ తయారు కావడానికి ముందు, అలాగే వక్ఫ్ బోర్డు ఆవిర్భవించక ముందే.. అంటే 1908 నాటికే (ఉదాహరణకు 11-11-1908 నాటి దస్తావేజు సంఖ్య 3403/1908) ఇవి ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయి ఉన్నాయి. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ ఈసీ రికార్డుల ప్రకారం ఇప్పటివరకు దాదాపు 1000కి పైగా క్రయవిక్రయ లావాదేవీలు నిరాటంకంగా జరిగాయి. క్షేత్రస్థాయి వాస్తవాలు, మున్సిపల్ పన్ను రికార్డులు, శతాబ్దాల నాటి దస్తావేజులను పరిశీలించకుండా కేవలం 'ఎ' రిజిస్టర్‌లో 'మసీదు ఇనాం' అని నమోదై ఉందన్న ఏకైక కారణంతో ఈ సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లను నిషేధిస్తూ నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ స్థలాలలో మసీదు ప్రతినిధుల అనుభవం ఎన్నడూ లేదు. దయచేసి మసీదు ఇనాం భూముల జాబితా నుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన దూబే జయదుర్గాబాయి విజ్ఞప్తి చేస్తూ.. చిట్టినగర్‌లోని కె.ఎల్.రావు నగర్‌లో సుమారు 40 ఏళ్ల క్రితం తమ తాత బొందిలి నందగోపాల్ సింగ్ శ్రీ జంబులాంబ దేవి ఆలయాన్ని ప్రతిష్టించారన్నారు. ఆయన అనంతరం తండ్రి దూబే ఈశ్వర్ ప్రసాద్, ఆపై తల్లి జమునాబాయి, కూతురు జయదుర్గాబాయి నిత్య పూజలు, కైంకర్యాలు నిర్వహిస్తున్నాం. గత 20 ఏళ్లుగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా జరుపుతున్నాం. ఆలయ ప్రాశస్త్యం పెరగడంతో ఆ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఆలయాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారు. ఏటా దసరా ఉత్సవాల సమయంలో గొడవలు సృష్టిస్తూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారు. ఇటీవల దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా, ఓర్వలేని సదరు వ్యక్తులు దాడులకు తెగబడుతున్నారు. తాను దివ్యాంగురాలిని కావడం, తల్లి వృద్ధాప్యంతో పాటు తీవ్ర అనారోగ్యంతో ఉండటాన్ని ఆసరాగా చేసుకుని ఆలయం నుంచి గెంటేయాలని, చంపేస్తామని బెదిరిస్తున్నారు. స్థానిక పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, నిందితులు తాత్కాలికంగా తగ్గినట్లు నటిస్తూ మళ్లీ దాడులు చేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామానికి చెందిన ఎన్.వి.వి. భాస్కరప్రసాద్, డి. చినబాలయ్య విజ్ఞప్తి చేస్తూ.. 1997లో ప్రజావసరాల నిమిత్తం జలవనరుల (ఇరిగేషన్) శాఖ వారు సర్వే నెం. 76 పరిధిలోని 25 సెంట్ల స్థలాన్ని తమ పంచాయతీకి బదిలీ చేశారన్నారు. గ్రామ ప్రధాన కూడలి కావడంతో ప్రజల సౌకర్యార్థం అక్కడ బస్ షెల్టర్ నిర్మించారు. పంచాయతీకి శాశ్వత ఆదాయం సమకూర్చే ఉద్దేశంతో బస్ షెల్టర్ పక్కనే ఖాళీ స్థలంలో 13 వాణిజ్య దుకాణాలను నిర్మించారు. అయితే, పంచాయతీ యంత్రాంగం అధికారికంగా ఎలాంటి అద్దె కేటాయింపు ప్రక్రియ చేపట్టకముందే, వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఆ దుకాణాలను ఆక్రమించి పంచాయతీకి ఎలాంటి అద్దె చెల్లించకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల గ్రామ పంచాయతీకి రావాల్సిన కీలక ఆదాయానికి గండి పడుతోంది. తగు చర్యలు తీసుకుని షాపుల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం మోగులూరు గ్రామానికి చెందిన ఎం. శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 363/1 పరిధిలో ఉన్న తమ స్థలంలోకి అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగా ప్రవేశించి హల్‌చల్ చేస్తున్నారు. ఆ అక్రమ చొరబాటును ప్రశ్నించినందుకు వయస్సులో పెద్దవారైన తన తండ్రిని కూడా చూడకుండా కొట్టడానికి వస్తున్నారని, బెదిరింపులకు గురిచేస్తున్నారు. తమ అనుమతి లేకుండా, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఆ స్థలంలోని వేప చెట్లను నరికివేసి అక్కడే తగలబెట్టారు. సదరు వ్యక్తికి రాజకీయ అండదండలతో దౌర్జన్యాలు చేస్తున్నాడు. కావున వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పెద్ద ఓబులేసు విజ్ఞప్తి చేస్తూ..తమకు వైఎస్ఆర్ కడప జిల్లా గోపవరం గ్రామంలోని సర్వే నెంబర్లు 214, 771, 370, 287, 372 పరిధిలో తనకు సుమారు 10 ఎకరాల పొలం ఉందన్నారు. సదరు భూమికి సంబంధించి స్పష్టమైన సరిహద్దులు లేకపోవడంతో సర్వే నిర్వహించి, హద్దు రాళ్లు వేయించి తనకు తగిన న్యాయం చేయాలని పలుమార్లు అధికారులు కోరిన ఎలాంటి న్యాయం జరగలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.





# అవినీతిలో జగన్ రెడ్డే ఛాంపియన్!

అవినీతిలో ఛాంపియన్‌గా నిలిచిన జగన్ రెడ్డి నేడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లపై అవినీతి ఆరోపణలు చెయ్యడం హాస్యాస్పదం. అధికారాన్ని అడ్డుపెట్టుకుని డజన్ల కొద్దీ కంపెనీలు పెట్టడం, రూపాయి పెట్టుబడి లేకుండా అవినీతి సొమ్ముతో మీడియా సామ్రాజ్యం స్థాపించడం, సిమెంటు పరిశ్రమలు, విద్యుత్ ప్లాంట్లు, రాష్ట్రానికో ప్యాలెస్ నిర్మించుకోవడం, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకోవడం, అంతులేని సంపదను పోగేసుకోవడం, ప్రభుత్వ సంపదనే కొల్లగొట్టి అపర కుబేరుడిగా, పారిశ్రామికవేత్తగా, పత్రికాధిపతిగా వెలిగిపోవడం, న్యాయ వ్యవస్థలోని లొసుగులను అడ్డుపెట్టుకుని దర్యాప్తు సజావుగా ముందుకు సాగకుండా అడ్డుకోవండంలో ఛాంపియన్‌గా నిలిచిన జగన్ రెడ్డికి ఇతరులపై అవినీతి ఆరోపణలు చెయ్యడానికి సిగ్గు అనిపించట్లేదా? తానేమిటో తెలిసి కూడా తన నటనా కౌశలాన్ని చూసి నమ్మి తనను ముఖ్యమంత్రిని చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలను వెర్రివాళ్లు అనుకుంటున్నారా? మీ అబద్ధాలకు ప్రజలు ఒకసారి మోసపోయి ఉండొచ్చు. పదేపదే మోసపోవడానికి సిద్ధంగా లేరు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేసిన ఆర్థిక నేరస్తుడు చెప్పే నీతులు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు. ఒక ఆర్థిక నేరగాడు జైలు నుంచి బయటకు రావడమే ఒక వింత అయితే, బయటికి వచ్చి సత్య సంధుడుగా పోజులివ్వడం మరొక వింత. సీఎం చంద్రబాబు, లోకేష్ అవినీతిపరులంటూ ఎన్ని అబద్ధాల ఆరోపణలు చేసినా, ఎన్ని కట్టు కథలు అల్లినా, ఎన్ని ఆదర్శాలు వల్లించినా ప్రజలు నమ్మరు. చరిత్ర ఎరుగని అవినీతి సామ్రాట్ అధికారం కోసం ఆదర్శాలు నూరిపోస్తూ మరోసారి జనాన్ని బురిడీ కొట్టించాలని చూస్తున్న దగా నాయకుడి చరిత్ర ప్రజలకు తెలియనిది కాదు.

**జగన్ దోపిడీకి నేటి వైసీపీ నేతల మాటలే అద్దంపడుతు న్నాయి**

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని కనీవినీ ఎరుగని స్థాయిలో దోపిడీకి పాల్పడిన జగన్ రెడ్డి అవినీతి అంటూ నీతులు చెప్పడం విడ్డూరంగా వుంది. బైరటీస్ అనుభవంతో వేలకోట్ల ఖనిజ నిక్షేపాలను అయినవాళ్ళకు బదిలీచేసి రాష్ట్ర ప్రయోజనాలకు తూట్లు పొడిచారు. జలయజ్ఞం, గనులు, సెజ్ లు, కారిడార్లు, పోర్టులు, నాలెడ్జ్ హబ్‌లు, లేపాక్షి, ఒడిస్సీ, ఎకనామిక్ సిటీలు, రస్ అల్ ఖైమా యవ్వారాలన్నీ, రాజావారి కన్నుబడ్డ ప్రతీదీ కుంభకోణమే. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాల్సిన వనరులతో హవాలా నడిపి లెక్కలేనన్ని బినామీ కంపెనీలతో చట్టం కళ్లుగప్పి నేరపూరిత కుట్రలకు పాల్పడ్డారు. పారిశ్రామిక కారిడార్ అంటూ వ్యాన్‌పిక్ సంస్థకు 28వేల ఎకరాలు కట్టబెట్టి రాష్ట్ర ప్రయోజనాలను భూస్థాపితం చేశారు తండ్రీ, తనయులు. ఆ శిథిలాల మీదనే తమ వ్యాపార సౌధాలు నిర్మించుకున్నారు. జగన్ దాచిందంతా జనాన్ని దోచిందే. అవినీతి వలన, అవినీతి కోసం పార్టీ పెట్టిన జగన్ రెడ్డి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌పై అవినీతి ఆరోపణలు చెయ్యడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు వుంది. అవినీతిలో దేశంలోనే కాదు ప్రపంచంలోనే వైఎస్ కుటుంబం ఛాంపియన్. భూ కబ్జాలు, గనుల దోపిడీ, లూటీలు, ప్రజా సంపద దోపిడీలో మీకు మీరే సాటి అని, చంబల్ లోయలో దోపిడీకి ముఠా నాయకుడు కావాల్సిన జగన్ ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడుతున్నాడు అన్నాడు మీ పార్టీలోనే వున్న తమ్మినేని సీతారాం గతంలో. అట్లాగే జగన్‌కి ఓట్లు వేస్తే దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం వస్తుందని, జగన్ దోచుకున్నది దాచుకోవడానికే అని, తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్నాడని, జగన్ వద్ద టన్నుల కొద్దీ డబ్బు మూలుగుతుందని కాంగ్రెస్‌లో వున్నప్పుడు బొత్స సత్యనారాయణ అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేలకోట్ల రూపాయల అక్రమార్జన సాగించిన జగన్ శ్వాస, ధ్యాస అంతా అవినీతి పంకిలమే. అటువంటి అవినీతిపరుడు, పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయి మొన్నటి ఎన్నికల్లో ఘోరంగా ప్రజల తిరస్కారానికి గురై దిక్కుతోచక దిక్కుమాలిన అవినీతి ఆరోపణలు చేస్తున్నారు చంద్రబాబుపై. అవినీతి గురించి తాను మాట్లాడితే ఎవరన్నా నవ్వుతారేమో అన్న ఇంగితం కూడా లేకుండా మాట్లాడటం సిగ్గుచేటు. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం, చంబల్ లోయ బందిపోటు దొంగ అంటూ జగన్‌పై నేటి వైసీపీ నేతల మాటలే అద్దంపడుతున్నాయి. ఎవరు అవినీతిపరులో, జగన్ వస్తే దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం వస్తుందని బొత్స సత్యనారాయణ అనగా, చంబల్ లోయ బందిపోట్లు అంటూ తమ్మినేని సీతారాం అన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌పై అవినీతి ఆరోపణలు చేస్తున్న జగన్ శిబిరంలోనే ఉన్న నాయకులు తనపై చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానం చెప్పగలరా? 2019-24 మధ్య జరిగిన పాలనపై వచ్చిన ఆరోపణలు, ఆర్థిక వ్యవహారాలు, మద్యం విధానం, ఇసుక విధానం, భూములు, అప్పులు, ప్రభుత్వ ఆస్తులు, ప్రాజెక్టుల వ్యయం ప్రతి అంశంపైనా అనేక ఆరోపణలొచ్చాయి. అప్పుడు ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు రాజీనామా చేయలేదు? ఆనాడు జగన్‌ను నమ్మవద్దని చెప్పిన బొత్స, తమ్మినేని ఇప్పుడు జగన్ చేస్తున్న ఆరోపణలను సమర్థించడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. నాడు మాట్లాడింది నిజమా? లేక నేడు చెప్తున్నదే నిజమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



**అవినీతి ఆరోపణలు చేసే నైతిక హక్కు ఎక్కడుంది?**

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల పై అవినీతి ఆరోపణలు చేసే ముందు జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, ఇతరులపై అవినీతి ముద్ర వేయడానికి ప్రయత్నించడం ప్రజలను మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. గత చరిత్రను మరిచిపోయిన జగన్ రెడ్డికి నేడు అవినీతి అంటూ ఆరోపణలు చేసే నైతిక హక్కు ఎక్కడుంది? అవినీతిలో జగన్ ఛాంపియన్ అంటూ పత్రికల్లో తీవ్రమైన కథనాలు ప్రచురితమయ్యాయి. అక్రమాస్తుల కేసులు ఎవరి చుట్టూ తిరిగాయి? జగన్ రెడ్డి రాజకీయ జీవితంలో అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు కొత్తవి కావు. ఆయనపై నమోదైన అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ దర్యాప్తు చేసి 19 చార్జిషీట్లు వేసి 2012లో ఆయన్ను అరెస్టు చేసి 16 నెలలు జైల్లో ఉంచింది. ఆ కేసుల్లో క్విడ్-ప్రోకో, పెట్టుబడులు, అధికారిక అనుకూలతలకు ప్రతిఫలంగా పెట్టుబడులు వచ్చాయన్న ఆరోపణలను దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అలాంటి నేపథ్యం ఉన్న జగన్ ఈరోజు తాను ఏదో సత్యహరిశ్చంద్రుడు వలే అవినీతి అనే పదాన్ని పదేపదే ఉపయోగిస్తున్నప్పుడు సహజంగానే ప్రజలు గతాన్ని గుర్తు చేసుకుంటారు. ప్రతిరోజూ ఒక కొత్త ఆరోపణ చేసి, దాని ఆధారంగా కేవలం రాజకీయ ప్రసంగాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదు. ప్రజలు ఇప్పుడు గతంకంటే రాజకీయంగా చాలా చైతన్యవంతులఅయ్యారు. ఎవరి పాలనలో ఏం జరిగిందో వారికి తెలుసు. జగన్, వైసీపీ నేతలు చంద్రబాబు, లోకేష్‌లపై ఆరోపణలు చేయొచ్చు. కానీ ప్రజలు అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పాలి. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రతి అంశాన్నీ చంద్రబాబు, లోకేష్‌లపైకి మళ్లించడం రాజకీయ ప్రచారం కావచ్చు. చరిత్రను మాత్రం చెరిపేయలేరు.

**జగన్ అవినీతి పాపాల చరిత్ర చెబితే చిత్రగుప్తుడి చిట్టా సరిపోదు**

జగన్ జమానాలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎంతో మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంపేసి రూ.3,500 కోట్ల దాకా ముడుపులు మేసి, అందులో 90శాతం సొమ్మును బిగ్‌బాస్ కి చేర్చినట్టు సమాచారం దీనికి సమాధానం చెప్పగలరా? ఏడంచెల వ్యూహంతో మద్యం దందాకు తెరతీసి, నెత్తుటికూడుకు లొట్టలేసిన మహా పాపానికి ఇప్పుడు ఏడు ఊచలు లెక్కబెడుతున్నారు జగన్ గ్యాంగ్. మద్యం తయారీ నుంచి విక్రయాల వరకు మొత్తం వ్యవస్థపై స్వారీ చేసిన జగన్ ముఠా తాము కోరినంత సొమ్మును ముట్టజెప్పడానికి అంగీకరించిన సంస్థలకే అత్యధిక ఆర్డర్లు ఇచ్చి, డిస్టిలరీలను గుప్పిటపట్టి, బినామీ కంపెనీలు పెట్టి పరమ నాసిరకం మందును జనానికి తాగబోయించారు. కాలకూట విషానికి ఏమాత్రం తక్కువ కాని 'జె' బ్రాండు మద్యం దెబ్బకు 2019-24 మధ్యలో ఒక్క జిల్లాలోనే 35-45 ఏళ్ల వయసులోని మగవాళ్లు 7వేల మందికి పైగా చనిపోయారని డీఆర్డీఏ, సెర్ప్ పరిశోధనలో బయటపడింది. ఎన్నో కుటుంబాలు అనాథలు కావడానికి కారకులైన కర్కోటకులందరూ నేడు కటకటాల్లోకి వెళ్ళారు. తాడేపల్లి నుంచి దుబాయ్ వరకు డెన్లు పెట్టి, మద్యం ముడుపుల పైకాన్ని పోగేసిన జగన్ ముఠా- ఎన్నికల వేళ ప్రజాస్వామ్యాన్ని కొనిపారేసినట్టు 'సిట్' దర్యాప్తులో వెల్లడైంది. తాడేపల్లి బిగ్‌బాస్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సాగిన స్వాహా పర్వంపై సమాధానం చెప్పే ధైర్యం జగన్‌కి వుందా? రాజ్యాంగ ప్రమాణాలకు పాతరేసి జగన్ ప్రభుత్వం పారించిన గరళ మద్యానికి 30 వేల కుటుంబాలు బలయ్యాయి. ఈ విధంగా జగన్ అవినీతి పాపాల చరిత్ర చెబితే చిత్రగుప్తుడి చిట్టా కూడా సరిపోదు. మేకతోలు కప్పుకున్న మేక వన్నె పులి వంటి మాటలకు అతికినట్టు సరిపోయే నయవంచక వ్యక్తిత్వం జగన్ రెడ్డిది. అవినీతి అంటూ సీఎం చంద్రబాబు, లోకేష్‌లపై ఆరోపణలు చేసి మళ్లీ మభ్యపెట్టాలని జగన్ ఆడుతున్న జగన్నాటకాలను జనం తెలుసుకోలేరు అనుకోవడం జగన్ అవివేకం. గత ఎన్నికల్లో జనం చేతిలో చావుదెబ్బ తిన్న తర్వాత కూడా జగన్ రెడ్డిలో మార్పు రాకపోవడం శోచనీయం..

- నీరుకొండ ప్రసాద్


## సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష



- **పాల్గొన్న మంత్రులు ఆనం, అనగాని, అనిత**
- **15న సీఎం చంద్రబాబు కార్యక్రమాలపై చర్చ**
- **భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికా రులను ఆదేశించారు. సచివాలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, దేవదా య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు ఈ నెల 15న శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమం, ధ్వజారోహణం, వాహన సేవలు, చక్రస్నానం తదిత ర ప్రధాన కార్యక్రమాలు, చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమగ్రంగా చర్చించారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## గోదావరి పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి: డీజీపీ



రాజమండ్రి (చైతన్యరథం): వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా శనివారం రాజమహేంద్రవరంలో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు పటిష్ఠమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని భౌగోళిక స్వరూపం, పుష్కరాల సమయంలో ఏర్పడే రద్దీ, ఘాట్లు, ట్రాఫిక్ పరిస్థితులు, పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లపై డీజీపీ చర్చించారు. 2027 ఫిబ్రవరిలోపు పోలీస్ కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మల్టీపుల్ పుష్కర్ జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి, అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. మైక్రో టీమ్స్‌ను ఏర్పాటు చేసి వారికి అవసరమైన సాంకేతిక పరికరాలను అందజేసి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చూడాలని నిర్దేశించారు. ఆయా పనుల పురోగతిని అంచనా వేసి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫీల్డ్ సిబ్బంది ద్వారా రియల్ టైమ్ సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరేలా సమర్థవంతమైన కమ్యూ నికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు.

చైతన్యరథం




అధికారం పోయిందన్న బాధ కంటే రాయలసీమ శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్న అక్కసు జగన్మోహన్ రెడ్డిలో కనిపిస్తోంది. రాయలసీమలో తండ్రి, కొడుకుల వల్ల సాధ్యం కాని అభివృద్ధి, సంక్షేమాన్ని... తండ్రి, కొడుకుల వల్ల ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టులను నేడు చంద్రబాబు ప్రభుత్వం చేసి చూపిస్తోంది. దీంతో నిత్యం విషం చిమ్మడమే పనిగా జగన్‌రెడ్డి, ఆయన ఫేక్ పత్రికలు పని చేస్తున్నాయి. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన వైసీపీ ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా పోతిరెడ్డిపాడు నిర్వహణకు నిధులు ఇవ్వలేని జగన్ రెడ్డి... నేడు గేటు తెగిపోయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తూ రాయలసీమ ప్రజలపై తప్పుడు విష బీజాలు నాటుతున్నాడు.

# పోతిరెడ్డిపాడుపై గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారం

## నాడు సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసి నేడు నీతులేంటి జగన్!

100 రోజుల్లో హంద్రీ-నీవాకు రూ.3,870 కోట్లు ఖర్చు చేసి పూర్తిచేసి 738 కి.మీ. కృష్ణా జలాలను పారించి రాయలసీమ జిల్లాలను కూటమి ప్రభుత్వం సస్యశ్యామలం చేసింది. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రెండేళ్లలోనే రూ.13,500 కోట్లు ఖర్చు చేయగా మరో రూ.10వేల కోట్లు ఖర్చు చేయబోతు న్నారు. రికార్డ్ టైంలో వెలిగొండను పూర్తిచేసి నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను తరలించారు. పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి ఉత్తరాంధ్ర జిల్లాలకు గోదావరి జలాలను తరలించారు. పట్టిసీమ ద్వారా రోజూ 7వేల క్యూసెక్కుల నీటిని కృష్ణా డెల్టాకు తరలించి గుంటూరు, కృష్ణా జిల్లాల రైతులకు చంద్రబాబు అండగా నిలిచారు. ఈ రెండేళ్ల పాలనలోనే దాదాపు రూ.27 వేల కోట్లు సాగునీటి రంగానికి చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసింది. మరో రూ.35వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులను పూర్తి చేయబోతోంది. సాగునీటి రంగానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుని 'వాటర్ మ్యాన్ ఆఫ్ నేషన్'గా కీర్తిస్తూ జాతీయ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ కథనం ప్రచురించింది. ఈ అక్కసును మనసులో పెట్టుకునే నిత్యం విషం జిమ్మే సాక్షి, గొడ్డలి పార్టీ నాయకులు నేడు రోప్ తెగిపోతేనే చంద్రబాబు ప్రభుత్వంపై దిగాజారిపోయి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతిఏటా ఎలాగైతే పోతిరెడ్డిపాడు వద్ద గేట్ల పనితీరుని పరిశీలిస్తారో ఈ ఏడాది కూడా అలాగే పరిశీలించారు. ఆ సమయంలో 9వ నెంబరు గేటు తెగి దాని ప్లేస్‌లో సెట్ అయ్యింది. ఎటువంటి లీకేజీ కూడా లేదు. రోజూ 8వేల క్యూసెక్కుల నీరు పోతిరెడ్డిపాడు నుంచి విడుదల అవుతోంది.

ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశాడు. రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో ఒక్క శాతం నిధులు కూడా సాగునీటి రంగానికి ఖర్చు చేయలేదు. ప్రాజెక్టులు కొట్టుకుపోయినా, గేట్లు తెగిపోయినా, కాలువలకు గండ్లు పడినా, తూములు దెబ్బతిన్నా, డయాఫ్రంవాల్ విధ్వంసమైనా పట్టించుకోలేదు. అన్నమయ్య, శ్రీశైలం, తుంగభద్ర, పింఛా, గుండ్లకమ్మ, ఎర్రకాలువ, పులిచింతల, అలగనూరు, గోరుకల్లు వంటి అనేక ప్రాజెక్టులు, రిజర్వాయర్లు దెబ్బతిన్నా రూపాయి కూడా



కేటాయించలేదు. కనీసం గ్రీజు పూసేందుకు కూడా నిధులు కేటాయించలేదు. వాటి పర్యవేక్షణ చూసే సాగునీటి సంఘాలను రద్దు చేశాడు. ఇలా మొత్తం సాగునీటి రంగాన్నే నిర్వీర్యం చేసి నేడు పోతిరెడ్డిపాడు వద్ద సాధారణ తనిఖీల్లో భాగంగా ఒక రోప్






ఊడిపోతే... గేటు తెగిపోయి కొట్టుకుపోయి నీళ్లు వృథాగా పోతున్నాయంటూ తప్పుడు కథనం ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందడాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారు.

### కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



జగన్ రెడ్డి ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది మృతి చెందారు



2021 ఆగస్టు 5న పులిచింతల ప్రాజెక్టులో కొట్టుకుపోయిన 16వ క్రస్ట్ గేట్



2021లో జగన్ నిర్లక్ష్యానికి ధ్వంసమైన పోలవరం డయాఫ్రంవాల్



జగన్ నిర్లక్ష్యానికి కొట్టుకుపోయిన తుంగభద్ర గేటు



2022లో భారీ వరదలకు గుండ్లకమ్మ 15 స్పిల్‌వే గేట్లలో మూడు దెబ్బతిన్నాయి




## చంద్రన్న రాకతో

### సాగునీటి ప్రాజెక్టులకు పునర్వైభవం

సాగునీటి రంగాన్ని కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టింది. రెండేళ్లలోనే రాష్ట్రంలో పనిచేయని లేదా పాక్షికంగా పనిచేస్తున్న 623 ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు, పునరుద్ధరణకు రూ.632 కోట్లు విడుదల చేశారు. అదనంగా 789 పథకాల నిర్వహణను 10 సంవత్సరాల పాటు అపరేషన్ అండ్ మెయింటెనెన్స్ చేపట్టేందుకు రూ.3,883 కోట్లతో చర్యలు చేపట్టారు. ఆరు నెలల్లోనే సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, 6,047 (Water Users Associations), 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలు... కాలువలు, గేట్లు, డ్రైనేజీ మౌలిక వసతుల మరమ్మతుల కోసం పని చేస్తున్నాయి. తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్ల మార్పిడికి రూ.54 కోట్లు ఖర్చు చేశారు. శ్రీశైలం, ధవళేశ్వరం (కాటన్ బ్యారేజ్), సోమశిల, గుండ్లకమ్మ, గోరకల్లు రిజర్వాయర్ల గేట్లు, రక్షణ పనులకు రూ.610 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టారు. జగన్ హయాంలో ఒక్క రూపాయి కూడా సాగానీటి ప్రాజెక్టుల మరమ్మతులకు కేటాయించలేదు. కానీ కూటమి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల భద్రతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పరిశ్రమల స్థాపనకు శ్రీకారం

**● నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే చొరవతో 70% సబ్సిడీ, కోట్లాది రూపాయల ఉచిత స్థలం కేటాయింపు**



నరసరావుపేట (చైతన్యరథం): డ్వాక్రా మహిళలు కేవలం చిన్న చిన్న రుణాలకే పరిమితం కాకుండా, సొంతంగా పరిశ్రమలు నడుపుతూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న సంకల్పంతో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా శనివారం నరసరావుపేట మండలం, కొండకావూరు గ్రామంలో స్థానిక రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రూ.2.33 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న కరివేపాకు (కర్రీ లీవ్స్) ప్రాసెసింగ్ ప్లాంట్‌కు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ... మహిళలను ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చేసి, విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే బలమైన ఆశయంతోనే కొండకావూరులో ఈ కరివేపాకు ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ ప్లాంట్‌ను వేరొకరిదిగా కాకుండా 'మన సొంత పరిశ్రమ' అనే భావనతో నిర్వహించి లాభాల బాట పట్టించాలని పిలుపునిచ్చారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే బ్రాండెడ్ ఉత్పత్తులను కొనుగోలు చేసే బదులు, మన ప్రాంతంలో పండే కరివేపాకుతో కారప్పొడులు, మసాలాలు, టీ పొడర్లు తయారు చేసి సొంత బ్రాండింగ్‌తో నరసరావుపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రైతులు మనవారే కనుక.. కరివేపాకును నేరుగా కిలో రూ.10కి అమ్ముకోవడం కంటే, ఈ ప్రాసెసింగ్ ప్లాంట్ ద్వారా విలువ పెంచి (వాల్యూ ఎడిషన్) విక్రయిస్తే కిలో రూ.50 నుండి రూ.60 వరకు ఐదారు రెట్ల అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.

మహిళలు ప్రతి నెలా స్థిరమైన ఆదాయం సాధించాలనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఈ ప్లాంట్ ఏర్పాటుకు రూ.2.33 కోట్ల నిధులతో పాటు దాదాపు 70 శాతం సబ్సిడీని, కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని ఉచితంగా కేటాయించేలా చేశామని ఎంపీ తెలిపారు. ప్లాంట్ నిర్మాణంతో పాటు మహిళలకు ప్రాసెసింగ్, ప్యాకింగ్ మరియు మార్కెటింగ్ విధానాలపై నిపుణులతో ఉచిత శిక్షణ ఇప్పిస్తామన్నారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో ఒక క్లస్టర్ చొప్పున మొత్తం 28 మండలాల్లో ఈ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా యజమానులుగా మారాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాది చేతల ప్రభుత్వం... పెట్టుబడులు వస్తున్నాయి... పోస్టులు భర్తీ చేస్తున్నాం

**● సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నాం... అయినా జగన్ గోబెల్స్ ప్రచారం : ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల ఆయన నివాసంలో శనివారం ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులున్నా సరే కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్తున్నామన్నారు. జీఎస్టీని పెంచుకుని కష్టకాలంలో కూడా రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టం లేకుండా కూటమి ప్రభుత్వం చూస్తోందన్నారు. గత ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించు కోలేదన్నారు. ధాన్యం కొన్న వెంటనే డబ్బులు వేయడంలో గానీ, క్రాప్ ఇన్సూరెన్స్ కానీ, నాణ్యమైన విత్తనాల సరఫరాలో గానీ ప్రభుత్వం రైతులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన వివరించారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకు రావడం వలన ప్రభుత్వ స్కూళ్ళ, కాలేజీల్లో సీట్ల డిమాండ్ పెరిగిందని గోరంట్ల చెప్పారు. అలాగే హాస్పిటల్స్ లో పోస్టులు భర్తీ చేయడం, సౌకర్యాలు కల్పించడం ద్వారా హాస్పిటల్స్‌ని ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నట్లు ఆయన వివరించారు. అయితే జగన్ గోబెల్స్ ప్రచారం మానలేదని గోరంట్ల విమర్శించారు.

ఒకప్పుడు కోడికత్తి డ్రామా ఆడి, ప్రజల్లో సానుభూతి పొందాడని, బాబాయ్‌ని గొడ్డలితో నరికిన కేసునుంచి బయట పడ్డానికి నానా రకాల ప్రయత్నాలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. అనేక కేసుల్లో బెయిల్ మీద ఉండి, గోబెల్స్ ప్రచారం చేస్తూ, సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నాడని గోరంట్ల విమర్శించారు. గతంలో అమరావతి భూముల విషయంలో అనేక సామాజిక వర్గాలు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు ఉంటే, ఒక వర్గమే ఉన్నట్లు ప్రచారం చేసారని ఆయన అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అన్ని విధాలా భ్రష్టు పట్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని, కేంద్రం ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేసారని, ముఖ్యంగా జల్ జీవన్ మిషన్ నిధులు కూడా దారిమళ్లించి దుర్వినియోగం చేసారని గోరంట్ల పేర్కొన్నారు. కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడం వలన ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ రెండేళ్లలో మళ్ళీ అభివృద్ధి పట్టాలెక్కించి, అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ముందుకు తీసుకు వెళ్తున్నారని ఆయన చెప్పారు.

**డీఎస్సీ పోస్టులపై వైసీపీ గోబెల్స్ ప్రచారం**

గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని గోరంట్ల విమర్శించారు. డీఎస్సీ ద్వారా పోస్టులు భర్తీ చేస్తే తేడా జరిగిపోయిందంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆరువేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసి, మరో 5వేల పోస్టులు భర్తీ కాబోతున్నాయని ఆయన అన్నారు. ఒక్క పోస్టు భర్తీ చేయకుండా కేవలం జగన్ బంధు జనంతో భర్తీ చేసి కర్రపెత్తనంతో అవినీతి అక్రమాలకు తెరలేపారని గోరంట్ల వ్యాఖ్యానించారు. అందుకు నిదర్శనం గోదావరి జిల్లాల్లో ఇళ్లస్థలాలు భూసేకరణ అని అన్నారు. బూరుగుపూడి, కానవరం భూములు సంగతేంటని ఆయన ప్రశ్నించారు.

**సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ**

రాజమహేంద్రవరం రూరల్ లో ఇప్పటివరకు 669మందికి 6కోట్ల 40లక్షల 3వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు ఇచ్చామని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఇందులో భాగంగా 40మందికి 32లక్షల 94వేల 763రూపాయలను చెక్కుల రూపంలో ఈరోజు ఆయన అందజేసారు. కాగా మానవతా దృక్పథంతో ఆర్థిక సహకారం రూ 52లక్షల 85వేలు, ఎల్ ఓ సి కింద 50మందికి 1కోటి 57లక్షల 55వేల రూపాయలను ఇప్పటివరకు ఇచ్చినట్లు ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు.

# శ్రీకాకుళం జీజీహెచ్‌లో రూ.23.75 కోట్లతో అత్యాధునిక క్రిటికల్ కేర్ బ్లాక్

**●ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ప్రజల సుదీర్ఘ స్వప్నం నేటితో సాకారమైంది. జిల్లా వాసులకు అత్యవసర, ప్రాణాధారమైన వైద్య సేవలను సకాలంలో అందించడమే లక్ష్యంగా, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ విశేష కృషితో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్'ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఉత్తరాంధ్ర ప్రజల పాలిట సంజీవనిగా మారనున్న ఈ బహుళ అంతస్తుల వైద్య విభాగాన్ని సుమారు రూ.23.75 కోట్ల భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మొత్తం 39,186 చదరపు అడుగుల విశాలమైన విస్తీర్ణంలో, అధునాతన మౌలిక సదుపాయాలతో ఈ భవనం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో సివిల్, ఎలక్ట్రికల్, సెంట్రల్ ఏసీ తదితర మౌలిక వసతుల పనుల కోసం రూ.16.63 కోట్లు వెచ్చించగా, ప్రాణ రక్షణకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల కోసం రూ.7.12 కోట్లు కేటాయించారు. ఈ భవనంలోని మొదటి అంతస్తులో మాతాశిశు సంరక్షణ విభాగం (MCH), డయాలసిస్ సేవలతో పాటు అత్యవసర వైద్యం కోసం ప్రత్యేకంగా ఆరు పడకల వార్డును అందుబాటులోకి తెచ్చారు. అంటువ్యాధులు ప్రబలినప్పుడు రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు రెండవ అంతస్తులో 25 పడకలతో కూడిన ఐసోలేషన్ (ISO) వార్డును అద్భుతంగా తీర్చిదిద్దారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారి కోసం మూడవ అంతస్తులో రెండు ఆపరేషన్ థియేటర్లు, 10 పడకల ఐసీయూ (ICU), 6 పడకల హెచ్‌డీయూ (HDU) ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టుకే తలమానికంగా నిలవనుంది. అలాగే, గుండె సంబంధిత వ్యాధులకు గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్యం అందించేందుకు వీలుగా నాలుగవ అంతస్తులో క్యాథ్ ల్యాబ్ (Cath Lab), 10 పడకల సీసీయూ (CCU) వార్డులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఇకపై గుండె రోగులు విశాఖపట్నం పరుగులు తీయాల్సిన అవసరం తప్పిందని ఎమ్మెల్యే గొండు శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ బ్లాక్‌లో ఇప్పటికే మెడికల్ ఆక్సిజన్ పైప్‌లైన్ల ఏర్పాటు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థల పనులు నూరు శాతం పూర్తయ్యాయి. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి అత్యవసర వైద్యం ఉచితంగా అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ఒక నిలువెత్తు నిదర్శనమని, త్వరలోనే ఇక్కడ అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలను సైతం ప్రభుత్వం ద్వారా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, ఆసుపత్రి అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న హెచ్‌డీఎస్ (HDS) కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించారు.

శ్రీకాకుళం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తూ, ఈ అత్యాధునిక వైద్య సదుపాయం సాకారం కావడంలో సంపూర్ణ మద్దతు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి శ్రీకాకుళం ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి దార్శనికత, నిరంతర ప్రోత్సాహంతోనే శ్రీకాకుళం నేడు అభివృద్ధి పథంలో శరవేగంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# టీడీపీ కార్యకర్తకు అండగా టీడీపీ ప్రమాద బీమా



దర్శి (చైతన్యరథం): ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో టీడీపీ నాయకులు గంగినేని శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదవశాస్తూ మరణించగా... పార్టీ సభ్యత్వం ద్వారా లభించే రూ.5 లక్షల ప్రమాద బీమాను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ తరపున ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును శనివారం వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండలం ఎంపీపీ మందులపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలంటే జగన్మోహన్‌రెడ్డి భయపడుతున్నారు : ఎంపీ చింతకాయల విజయ్

విజయనగరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలంటే వైసీపీ అధినేత జగన్ భయపడుతున్నారని రాజ్యసభ ఎంపీ, జిల్లా పరిశీలకుడు చింతకాయల విజయ్ ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో నామినేషన్ పత్రాలు దాఖలు చేయకుండా టీడీపీ, జనసేన అభ్యర్థులను అడ్డుకున్నారని, చాలా ప్రాంతాల్లో నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లిన వారిని భయపెట్టి పత్రాలను చించేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను అణగదొక్కి వారిపై దాడులు చేసిందన్నారు. శనివారం విజయనగరం టీడీపీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించారు. జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మతో కలిసి ఆయన ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి పాలన చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూస్తూ గొడ్డలి పార్టీకి కడుపు మండిపోతోందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు అందరూ సమష్టిగా ఉండి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందరం కలిసి అధిష్ఠానం నిర్ణయాలను, సూచనలను పాటించాలని పేర్కొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

●కార్మిక భవన్‌కు రూ.60 లక్షలు మంజూరు

●ఎంపీ పురందేశ్వరికి, ఎమ్మెల్యే ఆదిరెడ్డికి కార్మికుల కృతజ్ఞతలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కార్మికుల సౌకర్యార్థం క్వారీ సెంటర్‌లోని కార్మిక భవన్ అభివృద్ధికి రూ.60 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు కార్మిక సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ సీనియర్ కార్మిక నాయకులు వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు తదితరుల ఆధ్వర్యంలో కార్మిక సంఘాల ప్రతినిధులు తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం, టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయన్నారు. క్వారీ సెంటర్‌లో నిర్మించనున్న శ్రామిక భవనానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ఎంపీ పురందేశ్వరికి కార్మికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవనానికి సంబంధించి మిగిలిన పనులను కూడా పూర్తి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు త్వరలో కార్మిక సంఘాల ప్రతినిధులు, లేబర్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పేపర్ మిల్లు ఎన్నికల్లో టీడీపీ అనుబంధ కార్మిక సంఘమైన టీఎన్‌టీయూసీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలవడం కార్మికుల్లో టీడీపీకి ఉన్న మద్దతుకు నిదర్శనమని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేద్దాం



చింతలపూడి (చైతన్యరథం): ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతలపూడిలో జిల్లా ఎన్నికల పరిశీలకురాలు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు బడేటి చంటి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే గంట మురళీ, జిల్లా ప్రధానకార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషుతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో అవలంభించవలసిన అంశాలపై అతిథులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నేతలు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, నామినేటెడ్ పదవులు పొందిన నేతలు, అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ లక్ష్యం : బుచ్చిరాంప్రసాద్



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చారని, ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పానికి అనుగుణంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని బుచ్చిరాంప్రసాద్ వెల్లడించారు.

## పాలకొల్లును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

●రూ.1170 కోట్ల నిధులు తీసుకొచ్చా

●అభివృద్ధి, సంక్షేమంలో అందరూ భాగస్వాములు కావాలి-మంత్రి నిమ్మల

●నియోజకవర్గస్థాయిలో అధికారులు, కూటమి శ్రేణుల సమావేశం



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా, అగ్రగామిగా నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ గత రెండేళ్లలో పాలకొల్లు నియోజకవర్గానికి రూ.1170 కోట్ల నిధులు తీసుకొచ్చామని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇంత పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చానంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌ల సహకారమే అన్నారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో శనివారం నియోజకవర్గ స్థాయిలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా, రెవెన్యూ డివిజన్, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఉద్యోగులు ముఖ్య కూటమి నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడారు. నియోజకవర్గంలో పూర్తయిన, పురోగతిలో ఉన్న, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు.

**మంత్రి నిమ్మల మాట్లాడుతూ...**

ప్రజలు కూటమి ప్రభుత్వంపై, తనపై విశ్వాసంతో ఆశీర్వదించి బాధ్యతలు అప్పగించారని, ఆ నమ్మకానికి తగ్గట్టుగా ప్రజా రుణం తీర్చుకునేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిజాయితీ, పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతి పని ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించేలా ఉండాలని, ఫలితాలు స్పష్టంగా కనిపించాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కూటమి నాయకులు ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రజలకు తెలియజేయడం కూడా ముఖ్య బాధ్యతేనని చెప్పారు. అప్పుడే ప్రభుత్వ పనితీరు మరింత మందికి చేరుతుందని అభిప్రాయపడ్డారు.

## స్థానిక ఎన్నికలపై కూటమి నేతల సమన్వయంతో ముందుకు సాగాలి

●ఎన్నికల అబ్జర్వర్లతో రాజమహేంద్రవరంలో కూటమి పార్టీల జిల్లా స్థాయి సమన్వయ సమావేశం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని స్థానిక ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల అబ్జర్వర్‌గా దేవినేని ఉమ మహేశ్వరరావు, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణచౌదరి, బీజేపీ తరఫున బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేనపార్టీ తరఫున టివి రామారావు, మాజీ శాసనసభ్యులు, గంటా స్వరూప టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ మరియు రావడ నాగు ఆత్మ చైర్మన్ తదితర నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు తదితర అంశాలపై స్పష్టత వచ్చే వరకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో వ్యవహరించాలని సమావేశంలో నిర్ణయించారు. ఎన్నికల ప్రక్రియలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, ఎక్కడా సమన్వయ లోపానికి తావులేకుండా ముందుకు సాగాలని నాయకులు సూచించారు. అలాగే మండల, నియోజకవర్గ స్థాయిలో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల మధ్య నిరంతర సమన్వయం కొనసాగిస్తూ, ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని సమావేశంలో చర్చించారు. కూటమి ఐక్యతే బలం.. సమన్వయమే విజయానికి మార్గం అనే లక్ష్యంతో స్థానిక ఎన్నికలను సమష్టిగా ఎదుర్కొనేందుకు నాయకులంతా సిద్ధంగా ఉండాలని సమావేశంలో పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

## అర్హులైన పేదలందరికీ సామాజిక పింఛన్లు : ఎమ్మెల్యే నసీర్

●సచివాలయాల్లో దరఖాస్తులు అందించండి... చివరి రోజు వరకు వేచి చూడకండి



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క పేదవానికీ సామాజిక భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో భాగంగా నూతన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం స్వీకరిస్తోన్న దరఖాస్తుల ప్రక్రియను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక తూర్పు కార్యాలయానికి పింఛన్లపై అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ నెల 16వ తేదీ వరకు పింఛన్లు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి పింఛన్లు అందించనున్నట్లు చెప్పారు. అర్హులు సమీపంలోని స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా అర్హులైన లబ్ధిదారులు తక్షణమే అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. వృద్ధాప్య పింఛన్ కోసం ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటారని చెప్పారు. వితంతువులకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఉండాలని, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అవసరమని వివరించారు. రేషన్ కార్డు ఉన్న వారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని చెప్పారు. ఇంకా ఏదైనా సందేహాలు ఉంటే తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కూటమి నాయకులు వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి పింఛన్ దరఖాస్తులు పూర్తి చేయడంలోనూ, అప్లై చేయడంలోనూ సహకారం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకేసారి రూ.2 వేల పింఛన్ ను రూ.4 వేలకు పెంచారని గుర్తు చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు.

## టిడ్కోను ఆదర్శ కాలనీగా మారుస్తాం : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

●కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి... నూతన కమిటీ చేసే కృషికి సంపూర్ణ సహకారం అందిస్తా



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ-మచిలీపట్నం రోడ్డులోని టిడ్కో లేఅవుట్ ప్రాంగణంలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాముకు కాలనీ నివాసితులు ఘన స్వాగతం పలికారు. కాలనీలో ఏర్పాటు చేసిన సభా వేదికపై 30 మంది సభ్యులతో కూడిన టీడీపీ టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రమాణ స్వీకారం చేయించారు. కూటమి ప్రభుత్వంలో సేవా భావం, అంకితభావంతో టిడ్కో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్ల విషయంలో ఎవరెన్ని అబద్ధాలు చెప్పినా, ఈ పథకం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిందన్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని సీఎం చంద్రబాబు సమర్థవంతంగా వినియోగిస్తే.. గత వైసీపీ ప్రభుత్వం మాత్రం పథకాలను నిర్లక్ష్యం చేసి లబ్ధిదారులపై అదనపు భారాన్ని మోపిందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఎంతోమంది కాలనీకి వచ్చి ఇక్కడి సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని రాము తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సుమారు 85 శాతం పూర్తయిన టిడ్కో కాలనీ నిర్మాణంలో మిగిలిన 15 శాతం పనులను పూర్తి చేయడానికి గత ప్రభుత్వం ఏళ్లు గడిపిందన్నారు. కనీస మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం లబ్ధిదారులకు ఫ్లాట్లు అప్పగించారని ఆరోపించారు. ఎంతో ఆశలతో ఇళ్లలోకి వచ్చిన లబ్ధిదారులకు ఇక్కడ ఎదురైన సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి



వినుకొండ (చైతన్యరథం): సీఎం సహాయనిది పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 63 మంది లబ్ధిదారులకు, 31 లక్షలు 39 వేలు రూపాయల చెక్కులను శనివారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబునాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీకి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో స్థానిక ఎన్నికలకు కూటమి వ్యూహం

●ఎన్నికల అబ్జర్వర్లతో కూటమి పార్టీల జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొన్న దేవినేని ఉమా



విజయవాడ / రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలను సమష్టిగా ఎదుర్కొనేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అబ్జర్వర్ దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా కూటమి పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శనివారం నాడు రాజమండ్రిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు తదితర అంశాలపై స్పష్టత వచ్చే వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎక్కడా సమన్వయ లోపానికి తావులేకుండా ఎన్నికల సన్నద్ధత చేపట్టాలని నాయకులు సూచించారు. మండల, నియోజకవర్గ స్థాయిలోనూ మూడు పార్టీల నాయకుల మధ్య నిరంతర సమన్వయం కొనసాగించాలని, పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలని చర్చించారు. కూటమి ఐక్యతే బలం.. సమన్వయమే విజయానికి మార్గం అనే లక్ష్యంతో స్థానిక ఎన్నికలను సమష్టిగా ఎదుర్కోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రూ.50 లక్షలతో నూతన త్రాగునీటి పథకానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



బాపట్ల (చైతన్యరథం): మండలం చెరువు గ్రామంలో రూ.50 లక్షలతో నూతన త్రాగునీటి పథకానికి ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ప్రజలకు మరో కీలక హామీని నెరవేర్చేందుకు శ్రీకారం చుట్టారు. బాపట్ల మండలం చెరువు గ్రామంలో ప్రజల దీర్ఘకాలిక త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు, సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే త్రాగునీటి పథకానికి ఆయన శనివారం ఘనంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చవితి వేడుకులకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన దూండి రాకేష్



విజయవాడ (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లోనే 72 అడుగుల అత్యంత భారీ మట్టి వినాయకుడిగా ఖ్యాతి పొందిన దూండి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయకచవితి వేడుకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆహ్వానించామని ఉత్సవ కమిటీ వ్యవస్థాపకుడు, ఏపీ ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్ వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడను శనివారం ఉండవల్లిలోని నివాసంలో కలిసి వినాయకచవితి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. అనంతరం దూండి రాకేష్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా భారీ 72 అడుగుల మట్టి వినాయకుడిని నెలకొల్పుతున్నామని, ఈ ఉత్సవాలు గత ఐదేళ్లుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా 72 అడుగుల మహా మట్టి వినాయకుడి విగ్రహంతో పాటు 21 అడుగుల లక్ష్మి నరసింహస్వామి, లలితా త్రిపుర సుందరిదేవి అమ్మవార్ల రూపాలను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే అతిపెద్ద భారీ మట్టి గణపతిని ప్రజల శ్రేయస్సు కోసం నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, ఈనెల 13వ తేదీ సా5:30 గంటలకు వేలాది మంది ప్రజలు మధ్య ఆగమనం కార్యక్రమంలో వందలాది మంది మహిళలతో స్వామి వారికి ప్రత్యేక హారతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వినాయకచవితి మొదటి రోజు నుంచి 11వ రోజైన 24వ తేది వరకు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి భద్రతలు, అన్ని విఘ్నాలు తొలిగిపోవాలని రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ... ప్రత్యేక హెూమాలు, వ్రతాలు, విశిష్టమైన పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవాల్లో వివిధ కళాకారులతో ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకోనున్నట్లు దూండి రాకేష్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసిన వారిలో దూండి గణేష సేవా సమితి మహిళా కమిటీ సభ్యులైన దీప్తి పారేపల్లి, పేర్ల సరోజ, వనమా స్వాతి, దరిశి లక్ష్మి, వక్కలగడ్డ శిరీషా తదితరులు ఉన్నారు.

## వరుణ యాగం, విశ్వకర్మ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని కొల్లూరు మండలం కొల్లూరు గ్రామంలోని శ్రీ విజయగణపతి, శ్రీనగరేశ్వరస్వామి సహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానములలో నిర్వహించిన వరుణ యాగం మరియు విశ్వకర్మ పూజా కార్యక్రమాల్లో వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి నదులు, చెరువులు, జలాశయాలు నిండి, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నిర్వహించిన వరుణ యాగంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు నక్కా ఆనందబాబుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులు, ఆలయ నిర్వాహకులు మరియు స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండలం కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం : వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): ఉయ్యూరు మండలం, కాటూరు గ్రామంలో స్థానిక పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన రాజేంద్రప్రసాద్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఒక ప్రక్క రాష్ట్రానికి పరిశ్రమల ద్వారా పెట్టుబడులు తీసుకువస్తూనే, మరో ప్రక్క పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నటువంటి కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీలతో గెలిపించవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని రాజేంద్రప్రసాద్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వేమూరి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పాలన అందించడమే మా లక్ష్యం

గుంటూరు (చైతన్యరథం):ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గుంటూరు నగరంలోని 48వ డివిజన్లో శనివారం పర్యటించారు. స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతులు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నెల్లూరును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- రూపాయికే విలాసవంతమైన ఫంక్షన్ హాల్
- మంత్రి నారాయణ ప్రజా నిబద్ధత నిదర్శనం
- 1.40 కోట్లతో రేబాల పార్కు అభివృద్ధి
- హర్షం వ్యక్తం చేసిన పొంగూరు షరణి



నెల్లూరు (చైతన్యరథం): మా నాన్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారంలో 8వ డివిజన్‌లో పర్యటించినప్పుడు పండు అనే చిన్నారి కోరిన హామీని నెరవేర్చి, ఆ బాలుడి చేతుల మీదుగానే పార్కును ప్రారంభించడం ఆయన నైతికతకు, ప్రజా నిబద్ధతకు నిదర్శనమని మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. NCAP 25 లక్షలు, కార్పొరేషన్ 1.15 కోట్లు నిధులతో మొత్తం 1.40 కోట్ల అంచనాతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో అధునాతన AC జిమ్, కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వచ్చాయని, పేదలకు ప్రైవేట్ హాల్స్ భారం కాకూడదనే ఏకైక ఉద్దేశంతో సెంట్రల్ AC, 500 మంది కెపాసిటీ, విశాలమైన పార్కింగ్ ఉన్న హాల్‌ను కేవలం రూపాయికే అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 16న ఐటీ మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో కలిసి స్టోన్ హౌస్ పేటలోని RSR, మూలాపేటలోని DSR పాఠశాలల ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం రేబాల పార్కును పర్యటించిన షరణి, అక్కడ ఉన్న వాతావరణం, జిమ్ ఎక్విప్‌మెంట్ చాలా బాగుందని, ఎంతో ఆహ్లాదకరంగా ఉందని తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ నాన్న ఇచ్చే ప్రతి మాటనూ ఖచ్చితంగా పాటిస్తూ నెల్లూరును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతారని స్పష్టం చేశారు. ఇప్పటికే నగరంలో 35 పార్కులను అందుబాటులోకి తెచ్చామని, త్వరలోనే వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ పార్కులను కూడా ప్రారంభించబోతున్నామని వెల్లడించగా, అక్కడ తనతో సరదాగా గడిపిన పిల్లలు థాంక్యూ నారాయణ సార్, థాంక్యూ షరణి అంటూ ఎంతో ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ తిరుమల నాయుడు, కో క్లస్టర్ - హేమంత్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్,మల్లి, అజయ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మన ఒంగోలు - మన గర్వం నినాదంతో ఒంగోలు నగరపాలక సంస్థ 150 ఏళ్ల ఘన వేడుకలు



ఒంగోలు (చైతన్యరథం): 150 ఏళ్ల చారిత్రక ప్రస్థానంపై కలెక్టరేట్‌లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒంగోలు పురపాలక వ్యవస్థ ఆవిర్భవించి 150 సంవత్సరాల చారిత్రక మైలురాయిని (1876 - 2026) విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న విశిష్ట సందర్భాన్ని పురస్కరించుకుని, నగరాన్ని సమగ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మన ఒంగోలు - మన గర్వం" అనే స్ఫూర్తిదాయక నినాదంతో భారీ సేవా కార్యక్రమాలు, పారిశుధ్య, అభివృద్ధి మరియు సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికతో కూడిన విశేష బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విస్తృత పర్యటన

- ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే మా ప్రాధాన్యత

కావలి (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసే దిశగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చురుగ్గా వ్యవహరిస్తున్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. కావలి పట్టణ పరిధిలోని యానాదిరెడ్డి విగ్రహం కూడలి నుంచి ముసునూరు హైవే వరకు నూతనంగా నిర్మిస్తున్న సిక్స్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే మా మొదటి ప్రాధాన్యత. నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా రోడ్డు పనులను పూర్తి చేసి వాహనదారుల రాకపోకలకు అనుకూలంగా మార్చాలి" అని అధికారులను ఆదేశించారు.

**ముసునూరు బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు:**

పరిశీలన అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముసునూరు గ్రామానికి చేరుకుని, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోకి చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, పూజారులు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వేదపండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# సర్వేపల్లిలో ఊరూర అభివృద్ధి పనుల జాతర : ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): ఊరూర అభివృద్ధి పనుల జాతర మొదలైందని, వీలైనంత వరకు మంచి చేస్తామని, ఎట్టి పరిస్థితుల్లో దుర్మార్గాలకు అవకాశం ఇచ్చేది లేదని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మనుబోలు మండలం వీరంపల్లిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.78.40 లక్షలతో తాగునీటి పనులు, రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌కు పనులు చేపడుతున్నామని తెలిపారు. వీరంపల్లి పంచాయతీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, జలజీవన్ మిషన్‌లో భాగంగా రూ.1.80 కోట్లతో తాగునీటి పథకాల పనులు చేపట్టామన్నారు. రూ.50 లక్షలతో చెరువుకట్ల మరమ్మతులు చేపట్టామని, సుమారు రూ.14.50 లక్షలతో 3 గ్రావెల్ రోడ్లు నిర్మించామన్నారు. రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు అందుబాటులోకి వచ్చాయని, రూ.1.50 కోట్లతో ఆర్డీఎస్ఎస్ త్రీఫేజ్ లైన్ల పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల జాతర జరుగుతోందని, గత వైసీపీ పాలనలో వీరంపల్లి పంచాయతీని అవినీతి, అక్రమాలు, అరాచకాలకు నిలయంగా మార్చారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కొండుపాళెం దళితవాడలో 10 ఎస్సీ కుటుంబాలను దుర్మార్గంగా ఊరి నుంచి తరిమేశారని, సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేసే గిరిజన బిడ్డను బయటకు గెంటేసి ఆ పోస్టును రూ.5 లక్షలకు వైపీపీ నేత అమ్ముకున్నాడని అన్నారు. 5.50 ఎకరాల ప్రభుత్వ భూమిని అదే నాయకుడు సొంతం చేసుకున్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే అధికారులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే హైకోర్టులో స్టే తెచ్చుకున్నాడు. హైస్కూలు స్థలం 3.50 ఎకరాలను కబ్జా చేశారు. ఇప్పుడు దానిని స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉన్నాం. గ్రామంలో గ్రావెల్ రోడ్లను నిర్మిస్తుంటే అక్కంపేట వాసులను రెచ్చగొట్టి మట్టి తోలకాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అక్కంపేట వాసులు అసలు విషయం తెలుసుకుని అభివృద్ధి పనులకు సహకరించారు. మేము ఎప్పుడైనా సరే చేయగలిగితే మంచి చేస్తాం...కానీ ఎట్టి పరిస్థితుల్లో దుర్మార్గాలకు అవకాశం ఇవ్వం. ఇరిగేషన్ పనులను 100 శాతం పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.. ఎక్కడైనా పొరపాటు జరిగితే ఉపేక్షించబోమని ఎమ్మెల్యే సోమిరెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.

# ఒంగోలులో కూటమి పార్టీల నేతల భేటీ... స్థానిక సంస్థల ఎన్నికపై చర్చ



ఒంగోలు (చైతన్యరథం): ఎన్డీయే కూటమి భాగస్వామ్య పార్టీలైన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఒంగోలు రాంనగర్ రెండవ లైన్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కూటమి పార్టీల అధిష్టానం ఇచ్చిన దిశానిర్దేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సంసిద్ధం కావాలని, గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కూటమి పార్టీల మధ్య పరస్పర సమన్వయం, సహకారంతో పనిచేస్తూ ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల వ్యూహాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి ప్రజల మద్దతును కూడగట్టాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. మూడు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించే విధంగా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణను ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు.

# ఎన్టీఆర్ జిల్లాలో కూటమి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించేలా సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయం



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ భవన్ (ఎంపీ కార్యాలయం) వేదికగా కూటమి పార్టీల ముఖ్య నేతల సమావేశం శనివారం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో కూటమి అభ్యర్థులు పోటీ చేసే ప్రతి స్థానంలో విజయాన్ని సాధించి 100 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేయడమే లక్ష్యంగా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్ కందుల దుర్గేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), టీడీపీ విజయవాడ పార్లమెంట్ ఎలక్షన్ ఇన్‌చార్జ్ మక్కెన మల్లికార్జునరావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యురాలు బండి కోమలి, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ స్టేట్ హెడ్‌క్వార్టర్స్ ఇన్‌చార్జ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి అభ్యర్థి గెలుపే ఏకైక లక్ష్యం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసే ప్రతి అభ్యర్థి గెలుపే ఏకైక లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కూటమిలో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి పోటీ చేసినప్పటికీ, మిగిలిన రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలు నిర్ణయించారు. ప్రభుత్వ పనితీరు, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్ స్థాయిలో ప్రజలకు వివరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయి వరకు పక్కా సమన్వయంతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మూడు పార్టీల స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని చర్చించారు.

**కూటమి ఐక్యత మరింత బలోపేతం**

కూటమి పార్టీల మధ్య ఐక్యత, పరస్పర సహకారంతో ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని స్థానాల్లో విజయాన్ని సాధించి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించే దిశగా సమష్టిగా పనిచేయాలని నేతలు స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందుగానే క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, బలమైన అభ్యర్థుల ఎంపికతో పాటు ప్రచార వ్యూహాలను రూపొందించి పక్కా ప్రణాళికతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆలకుంట రాము... 5.03లక్షల రూపాయల చెక్కును సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించిన ఎమ్మెల్యే



అనంతపురం (చైతన్యరథం): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. నగరంలోని 41వ డివిజన్, యువజన కాలనీకి చెందిన ఆలకుంట రాము తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక టీడీపీ నాయకులు ఆర్థికంగా అండగా నిలిచేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా దరఖాస్తు చేయించారు. ఇంతలో పరిస్థితి విషమించి రాము చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కు వచ్చేలా చేశారు. మొత్తం 5.03లక్షల రూపాయల చెక్కును స్వయంగా రాము ఇంటికి తీసుకెళ్లి.. రాము సతీమణి సంగమ్మకు అందజేశారు. ముందుగా సంగమ్మతో పాటు పిల్లలను పలకరించారు. రాము మృతి చెందడం చాలా బాధాకరమని.. పార్టీ కోసం బాగా పని చేసేవాడన్నారు. ప్రస్తుతం సీఎంఆర్ఎఫ్ ద్వారా మీకు కొంత ఆర్థికంగా అండగా ఉండేలా చూశామని.. భవిష్యత్ లో ఏకష్టం వచ్చినా నాతో పాటు పార్టీ ఉంటుందన్నారు. పిల్లల చదువుల గురించి ఆరా తీయగా.. వారు ధర్మవరంలో చదువుతున్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్లి.. ట్రస్ట్ ద్వారా చదివించేలా చూస్తామని దగ్గుపాటి ప్రసాద్ భరోసా ఇచ్చారు.

## బి.వి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో పరిధిలోని బి.వి. నగర్ నగర్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి అనుమతులు మంజూరైన పనుల ప్రారంభం కోసం రైల్వే అధికారులు, ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. కొండాయపాలెం గేట్, బి.వి.నగర్ రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలు లేనందున ప్రజలు మరియు వాహనదారులు అనేక ఏళ్లుగా ఇబ్బందిపడుతున్నారని, దశాబ్దాల కలగా ఉన్న కొండాయపాలెం, బి.వి.నగర్‌ల వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. అడిగిన వెంటనే స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, రైల్వే



అండర్ బ్రిడ్జి మంజూరు కోసం కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు ప్రజల తరుపున కోటంరెడ్డి ప్రత్యేక ధన్యావాదాలు జరిపారు.

## ప్రజల ఆరోగ్యమే తొలి ప్రాధాన్యత... గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

### ●బనగానపల్లెలో రూ.71 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ప్రారంభించిన మంత్రి బీసీ



బనగానపల్లె (చైతన్యరథం): ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రూ.71 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ నూతన ఆయుర్వేద వైద్యశాలను రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. నూతన వైద్యశాల అందుబాటులోకి రావడంతో బనగానపల్లె పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మన దేశానికి వేల సంవత్సరాలుగా గొప్ప ఆయుర్వేద వైద్య సంప్రదాయం ఉందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలతో పాటు ఆయుర్వేద వైద్యాన్ని కూడా మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నూతన ఆయుర్వేద వైద్యశాల ద్వారా ప్రజలకు వైద్యుల సలహాలు, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సతో పాటు ఆయుర్వేద మందులు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వెల్లడించారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కూడా మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు, ఆధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేద వైద్యానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఈ నూతన వైద్యశాల సేవలను బనగానపల్లెతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోనే నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## గుంతకల్లులో కోటి 25 లక్షలతో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ ప్రారంభం



గుంతకల్లు (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రి నందు కోటి 25 లక్షలతో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద మరియు మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలను ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఈ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఒకే చోట సమగ్ర పరీక్షలు ఈ ల్యాబ్ ద్వారా రక్తం, మూత్రం, మైక్రోబయోలాజికల్, పాథాలజీ, బయోకెమిస్ట్రీ మరియు వ్యాధి నిర్ధారణకు సంబంధించిన అనేక రకాల అధునాతన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారని తెలిపారు. తక్షణ ఫలితాలు గతంలో కొన్ని సంక్లిష్టమైన పరీక్షల కోసం ఇతర దూర ప్రాంతాలకు లేదా ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆ అవసరం లేకుండా ఆసుపత్రిలోనే త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ల్యాబ్ సౌకర్యాన్ని గుంతకల్లు మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యాధికారులు అలాగే గుంతకల్ పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

## తాగునీటికి ఎక్కడా సమస్య రానివ్వద్దు.. ముందస్తు ప్రణాళికలు ఉండాలి

- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష
- జల్ జీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్న సునీత
- రాబోయే రోజుల్లో పరిస్థితులు దృష్టించుకోవాలని సూచన



రాప్తాడు ( నియోజకవర్గంలోని 6మండలాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రానివ్వద్దని.. అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ఎల్-నినో సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, అలాగే ఎక్కడెక్కడ సమస్య ఉందన్నది తెలుసుకున్నారు. ఇప్పటికే తన దృష్టికి వచ్చిన ప్రాంతాల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ, పాపంపేట, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, పంపనూర్ తండా, ఇంకా రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలోని గ్రామాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. బోర్లలో నీటి మట్టం తగ్గినప్పుడు పైపులు అదనంగా దించడం, మోటార్స్ వెంటనే రిపేర్ చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. అనంతపురం రూరల్ మండలంలో ప్రస్తుతం జలజీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తిచేస్తే రెండు నెలల్లో నీరు ఇవ్వగలుగుతామన్నారు. అక్కంపల్లి దగ్గర బోర్లను రన్ చేస్తే కక్కలపల్లి, పాపంపేటకు ఇవే నీరు సరఫరా చేయవచ్చన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద 8 ట్యాంకులు కట్టి వాటి ద్వారా ఎస్కేయూ వరకు నీరు ఇస్తున్నామన్నారు. నరసనాయనకుంట, ఎం.బి.పల్లి, సజ్జల కాలువ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న నీటి సమస్యను తీర్చినట్టు చెప్పారు. చియ్యేడు ఎస్సీ కాలనీ, అక్కంపల్లి, సుభాష్ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రాప్తాడు మండలం పాలబావి మినహా ఇంకా ఏ గ్రామాల్లోనూ నీటి సమస్య లేదని.. కాకపోతే భూగర్భ జలాలు తగ్గుముఖం పడితే.. రానున్న రోజుల్లో నీటి సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. కావున సర్ఫేస్ వాటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెన్నేకొత్తపల్లి మండలం పలెన్నగారిపల్లి, ప్రసన్నాయపేట డిపినింగ్ చేయాల్సి ఉందన్నారు. ఒంటికొండ, హరియాన్ చెరువు, న్యామద్దెల, ప్యాదిండి, సికేపల్లి, పల్లెన్నగారిపల్లిలో నీటి సరఫరా కోసం ట్యాంకర్లు అవసరం ఉంటుందన్నారు. రామగిరి మండలం కొండాపురం, మాదాపురంలో కాస్త నీరు తగ్గిందని.. గంగంపల్లి నుండి సరఫరా చేస్తున్నారన్నారు. సంపుకు కనెక్షన్ ఇవ్వడానికి పైపులు కావాలని, డీప్పింగ్ చేయాలన్నారు. నరసంపల్లి సంపుకు నీరు నింపితే రామగిరి మండలంలోని 12 గ్రామాలకు, కనగానపల్లి మండలంలో 22 గ్రామాలకి నీటి సరఫరా చేయవచ్చన్నారు. వీటికి అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు తాండాకు సరఫరా చేసే మోటారు కెనాల్‌లో ఉందని.. దాని మరమ్మతుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడాలన్నారు. సత్యసాయి నీటి సరఫరా కొనసాగితే ఆత్మకూరులో ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. మరోవైపు నూతన పింఛన్ల కోసం దరఖాస్తుల గురించి కూడా చర్చించారు. పింఛన్ల విషయంలో తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒంటరి మహిళ సర్టిఫికెట్లు, ఇతర ధృవ పత్రాలకు సంతకాలు ఆలస్యం కాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు.

## చేర్లోపల్లి రిజర్వాయర్ నుంచి కుప్పంకు నీటి విడుదల




కదిరి (చైతన్యరథం): చేర్లోపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా కుప్పం ప్రాంతానికి నీటిని విడుదల చేసినట్లు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా నీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కుప్పం ప్రాంత రైతులకు సాగునీరు అందడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం, సాగునీటి భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో SE, HNSS C.R.రాజగోపాల్, ఎం.రామ సుబ్బయ్య, EE,HNSS, G. వేణుగోపాల్ రెడ్డి, DEE, HNSS,M. పాండురంగయ్య, AEE,K. కైలాష్ కుమార్ రాజు, AEE,M. హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్ర
NRI TDP
చైతన్యరథం

## విదేశీ ఉద్యోగార్థులకు

# యూఏఈ తీపి కబురు

### స్పాన్సర్ లేకుండానే వీసా పొందే వెసులుబాటు



**యూఏఈ:** విదేశీ ఉద్యోగార్థులకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్థానికంగా ఎటువంటి స్పాన్సర్ లేకపోయినా యూఏఈకి వచ్చి నేరుగా ఉద్యోగం వెతుక్కునేందుకు వీలుగా 'జాబ్ సీకర్ వీసా' ప్రకటన విడుదల చేసింది. ఈ పథకం కింద 60, 90, 120 రోజుల కాలపరిమితితో కూడిన సింగిల్ ఎంట్రీ వీసాలను జారీ చేయనున్నారు. దీనిద్వారా అర్హత కలిగిన భారతీయ నిరుద్యోగులు ముందుగా చేతిలో ఉద్యోగ ఆఫర్ లెటర్ లేకపోయినా యూఏఈకి వెళ్లవచ్చు. అక్కడే ఉంటూ వివిధ సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు, నియామక ప్రక్రియల్లో నేరుగా పాల్గొనేందుకు వెసులుబాటు లభిస్తుంది.

**అర్హత నిబంధనలు ఇవే:** దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఈ వీసా లభించదని, అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్య స్థాయి, ఆర్థిక వనరులను బట్టి మాత్రమే యూఏఈ ప్రభుత్వం జారీ చేస్తుందని స్పష్టం చేసింది.

**నైపుణ్య స్థాయి:** యూఏఈ మానవవనరుల విభాగం నైపుణ్య వర్గీకరణ ప్రకారం దరఖాస్తుదారులు 1, 2, 3 నైపుణ్య స్థాయిలు కలిగి ఉండాలి.

**విశ్వవిద్యాలయ అర్హత:** ప్రపంచంలోని టాప్-500 విశ్వవిద్యాలయాల్లో గత రెండేళ్లలో డిగ్రీ పూర్తి చేసిన వారు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

**ఆర్థిక స్వావలంబన:** యూఏఈలో నివసించే కాలంలో ఖర్చులను భరించడానికి సరిపడా ఆర్థిక వనరులు ఉన్నట్టు నిరూపించుకోవాలి. అవసరమైన పత్రాలు: కనీసం ఆరు నెలల చెల్లుబాటు ఉన్న పాస్‌పోర్ట్, తాజా ఫొటోలు, ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.




# 'తానా' ఒహాయో వ్యాలీ బృందం ఉదారత

### అరోరా పాఠశాల విద్యార్థులకు బ్యాక్ ప్యాక్‌ల పంపిణీ

**క్లీవ్‌ల్యాండ్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఒహాయో వ్యాలీ బృందం "గివింగ్ బ్యాక్ టు ది కమ్యూనిటీ" స్ఫూర్తితో నిర్వహించిన బ్యాక్ ప్యాక్ కార్యక్రమం విజయవంతమైంది. అరోరా సిటీ కో-ఆర్డినేటర్ రామారావు పంగులూరి నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో రీజినల్ రిప్రజెంటేటివ్ ప్రదీప్ చందనం స్వయంగా పాల్గొని బ్యాక్ ప్యాక్‌లను పంపిణీ చేశారు. లక్ష్మి యార్లగడ్డ, నరేష్ బొడ్డు, సుహాసిని అడ్డగడ, సాయి రెడ్డి టేకుర్తి విద్యార్థుల కోసం సేకరించిన బ్యాక్ ప్యాక్‌లను అరోరా పాఠశాలల ప్రతినిధులకు అందజేశారు. స్థానిక విద్యార్థుల విద్యా ప్రయాణానికి సహకరించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తానా ప్రతినిధులు, వాలంటీర్లు, స్పాన్సర్లు, స్థానిక నాయకులు, పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సహకారాన్ని అరోరా పాఠశాలల నాయకత్వ బృందం అభినందించింది. ఈ సేవా కార్యక్రమానికి మార్గదర్శకత్వం అందించిన తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, రీజినల్ రిప్రజెంటేటివ్ ప్రదీప్ చందనం, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శివ చావా, కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, ఒహాయో వ్యాలీ బ్యాక్‌ప్యాక్ కో-చైర్ సతీష్ దంతులూరి, తానా బ్యాక్ ప్యాక్ చైర్ నరేష్ బొడ్డులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన తానా టీమ్ స్క్వేర్ ఒహాయో కో-చైర్ సుహాసిని అడ్డగడ, ఒహాయో వ్యాలీ బాలోత్సవం కో-చైర్ ప్రియాంక యడ్లపల్లి, ఒహాయో వ్యాలీ కళాశాల కో-చైర్ లక్ష్మి యార్లగడ్డలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బ్యాక్‌ప్యాక్‌ల సేకరణ, ప్యాకింగ్, రవాణా, పంపిణీలో సహకరించిన వాలంటీర్లు, స్పాన్సర్లు, అరోరా పాఠశాలల నాయకత్వ బృందం, ఉపాధ్యాయులు, సిబ్బంది, సమాజ సభ్యులందరికీ తానా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.








# తెలుగు సమాజం తోడ్పాటు మరువలేనిది

### ప్రపంచ బాక్సింగ్ చాంపియన్, అర్జున అవార్డు గ్రహీత నిఖత్ జరీన్

### దోహాలో తెలుగు ప్రవాసుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దోహా (ఖతార్):** సొంత గడ్డకు వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ ఖతార్‌లోని తెలుగు వారి ఆప్యాయత, అనురాగాల మధ్య సొంత ఇంట్లో ఉన్న భావన కలిగిందని రెండుసార్లు ప్రపంచ బాక్సింగ్ చాంపియన్, అర్జున అవార్డు గ్రహీత నిఖత్ జరీన్ అన్నారు. ఇటీవల దోహాలోని ఐసీసీ అశోకా హాలులో తెలుగు ప్రవాసులు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఆమె మాట్లాడారు. క్రీడా రంగంలో తన ఎదుగుదలకు తెలుగు సమాజం అందించిన తోడ్పాటు, ఆదరణ ఎంతో కీలకమైనవని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. మోకాలు గాయానికి శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న నిఖత్ ప్రస్తుతం ఖతార్‌లోని తన బంధువుల వద్ద సమయం గడుపుతున్నారు. రాబోయే 2028 ఒలింపిక్స్ పోటీలకు సన్నద్ధమవుతున్నట్టు ఆమె తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఖతార్‌లోని భారత రాయబారి డాక్టర్ కె.శ్రీకర్‌రెడ్డి మాట్లాడుతూ... 'సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా మనిషి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిఖత్ జరీన్ నిరూపించారు' అని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉత్సాహవంతులైన మహిళా క్రీడాకారులకు ఆమె ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత అని ప్రశంసించారు. తెలుగు క్రీడా సంఘం (టీఎస్ఏ) అధ్యక్షుడు అబ్బగోని శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు నేల కన్న రత్నాల్లాంటి ఆడబిడ్డల్లో నిఖత్ ఒకరని అభివర్ణించారు. నిజామా బాద్‌లోని ఒక సాధారణ సంప్రదాయ కుటుంబం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన ఆమె తీరు బాలికలందరికీ ఆదర్శనీయమని ఖతార్ ప్రీమియర్ లీగ్ అధ్యక్షుడు సిరాజ్ అన్సారీ పేర్కొన్నారు. భారత రాయబార్య కార్యాలయం ఫస్ట్ సెక్రటరీ హరీష్ పాండే విశిష్ట అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో ఐఎస్‌సీ అధ్యక్షుడు ఈపీ అబ్దుల్ రెహమాన్, ఐసీసీ అధ్యక్షుడు ఏపీ మణికంఠన్, ఐసీబీఎఫ్ అధ్యక్షుడు షానవాస్ బావా, ఐబీపీసీ అధ్యక్షుడు తాహా మొహమ్మద్, ఐసీబీఎఫ్ సలహా మండలి చైర్మన్ కేఎస్ ప్రసాద్, ఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణకుమార్, డీపీఎస్ గ్రూప్ అడ్వైజర్ అస్నా నఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

### బాక్సింగ్ రింగ్‌లో బంగారు కొండ

తెలంగాణలోని నిజామాబాద్‌లో 1996 జూన్ 14న జన్మించిన నిఖత్ జరీన్ చిన్న వయసులోనే బాక్సింగ్ కెరీర్ ప్రారంభించింది. 2011లో AIBA ఉమెన్స్ యూత్ & జూనియర్ వరల్డ్ బాక్సింగ్ చాంపియన్ షిప్స్‌లో గోల్డ్ మెడల్ గెలుచుకుంది. 2014లో సెర్బియాలో జరిగిన నేషన్స్ కప్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లోనూ సత్తాచాటి గోల్డ్ మెడల్ ఖాతాలో వేసుకుంది. 2019లో బల్గేరియాలోని సోఫియాలో జరిగిన స్ట్రాండ్జా మెమో రియల్ బాక్సింగ్ టోర్నమెంట్, 2021లో టర్కీలో జరిగిన ఇస్తాంబుల్ బోస్ఫరస్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. 2022, 2023ల్లో వరల్డ్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకుంది. కామన్వెల్త్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్, ఏషియన్ గేమ్స్‌లో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకుంది. జరీన్‌కు హైదరాబాద్‌లో 600 గజాల ఇంటి స్థలాన్ని రేవంత్ ప్రభుత్వం కేటాయించింది. గ్రూప్-1 కేడర్ ఉద్యోగం ఇవ్వగా డీఎస్పీగా విధుల్లో చేరింది.

# మాజీ ప్రియురాలిపై రూ.3.5 కోట్ల దావా

### భారత సంతతి సీఈవోకు సింగపూర్ కోర్టులో చుక్కెదురు

**సింగపూర్:** ప్రేమించిన అమ్మాయి నుంచి విడిపోవడాన్ని తట్టుకోలేకపోయాడు ఓ భారత సంతతి సీఈవో. తనను కాదనుకున్నప్పుడు తాను ఇచ్చిన డబ్బులు, ఖరీదైన కానుకలు ఎందుకు తీసుకున్నావని ప్రశ్నించినా ఎటువంటి స్పందన లేదు. దీంతో ప్రియురాలిపై తాను ఖర్చు చేసిన రూ. 3.5కోట్లు తిరిగి ఇప్పించాలని కోరుతూ సింగపూర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు.

భారత సంతతికి చెందిన చందర్ అగర్వాల్ కొన్నేళ్ల క్రితం సింగపూర్ వెళ్లి అక్కడే లాజిస్టిక్స్ కంపెనీ సీఈవోగా స్థిరపడ్డారు. 2019లో ఫెలిసియా లీ అనే యువతితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. అయితే మనస్పర్థలు రావడంతో 2023లో వారిద్దరూ విడిపోయారు. అనంతరం తమ సంబంధం కొనసాగిన ఇన్నేళ్లలో ఫెలిసియా చదువు, బహుమతుల కోసం తాను సుమారు రూ. 3.5 కోట్లు (468,090 సింగపూర్ డాలర్లు) ఖర్చు చేశానని, వాటిని ఆస్తి/అప్పు ఒప్పందం కింద తిరిగి ఇప్పించాలని అగర్వాల్ సింగపూర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఆ ఒప్పంద పత్రాలపై తాను ఎలాంటి సంతకాలు చేయలేదని ఫెలిసియా న్యాయస్థానానికి తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు... వీరిద్దరి మధ్య జరిగిన చాటింగ్‌లలో యువతికి కానుకలు ఇస్తున్నట్టు చందర్ స్వయంగా పేర్కొన్న విషయాలను పరిగణలోకి తీసుకుంది. ఆ మొత్తాన్ని చందర్ అగర్వాల్ ఇష్టపూర్వకంగా బహుమతులుగానే ఇచ్చారని నిర్ధారించిన కోర్టు ఆయన వాదనను పూర్తిగా తోసిపుచ్చింది. అంతే కాకుండా ఈ కేసు విచారణకు సంబంధించి ఫెలిసియాకు అయిన న్యాయపరమైన ఖర్చులను కూడా చందర్ అగర్వాలే చెల్లించాలని ఆదేశించింది.

# విభేదాలపై భారత్ దౌత్య విజయం

- 'ఢిల్లీ డిక్లరేషన్'కు బ్రిక్స్ ఆమోదం
- పశ్చిమాసియా యుద్ధంపై ఆందోళన..
- ఏకపక్ష టారిఫ్‌లు, ఆంక్షలకు వ్యతిరేకత..
- ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్'







భారత్ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కీలక దౌత్య విజయాన్ని నమోదు చేసింది. సభ్య దేశాలమధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ 'ఢిల్లీ డిక్లరేషన్'కు ఏకాభిప్రాయం సాధించడం ద్వారా బ్రిక్స్ తన ఐక్యతను చాటుకుంది. ముఖ్యంగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం విషయంలో ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య తీవ్ర భిన్నాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో ఈ ఏకాభిప్రాయం సాధించడం భారత్‌కు దౌత్యపరంగా పెద్ద విజయంగా భావిస్తున్నారు. సౌదీ అరేబియాతోపాటు ఇరాన్, యూఏఈ వంటి విభిన్న ప్రయోజనాలు కలిగిన దేశాలను ఒకే ప్రకటనకు తీసుకురావడంలో భారత్ అధ్యక్షత కీలకంగా నిలిచింది. తాజా సమాచారం ప్రకారం తీవ్ర చర్చల అనంతరం సభ్య దేశాలు న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాయి.

**యుద్ధంపై 'గరిష్ఠ సంయమనం'**

ఢిల్లీ డిక్లరేషన్‌లో పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. పరిస్థితి మరింత విషమించకుండా అన్ని పక్షాలు గరిష్ఠ సంయమనం పాటించాలని పిలుపునిచ్చాయి. పౌరులు, పౌర మౌలిక వసతులకు రక్షణ కల్పించాలని, దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని స్పష్టం చేశాయి. అంతర్జాతీయ వివాదాలకు సైనిక మార్గంకంటే చర్చలు, సంప్రదింపులు, దౌత్యం ద్వారా పరిష్కారం కనుగొనాలని పునరుద్ఘాటించాయి. ఇరాన్, యూఏఈ మధ్య పశ్చిమాసియా యుద్ధంపై విభేదాలు ఉండటంతో డిక్లరేషన్‌లోని భాషపై కూడా తీవ్ర చర్చలు జరిగాయి. ఒక దశలో ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం సాధ్యమవుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. గతంలో బ్రిక్స్ విదేశాంగ మంత్రులస్థాయిలో కూడా ఇలాంటి విభేదాల కారణంగా ఉమ్మడి ప్రకటన విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే భారత్ అధ్యక్షతన సాగిన చర్చలు చివరకు సానుకూల ఫలితాన్నిచ్చాయి.

**ఏకపక్ష టారిఫ్‌లపై తీవ్ర అభ్యంతరం**

ప్రపంచ వాణిజ్యంలో పెరుగుతున్న ఏకపక్ష టారిఫ్‌లు, నాన్-టారిఫ్ చర్యలపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి చర్యలు తీసుకోవడంవల్ల అంతర్జాతీయ వాణిజ్యం, సరఫరా వ్యవస్థలు దెబ్బతింటాయని పేర్కొన్నాయి. నియమాధారిత, న్యాయబద్ధమైన బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థ అవసరమని స్పష్టం చేశాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టి అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని పిలుపునిచ్చాయి. అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా విధించే ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు, నిర్బంధ చర్యలపైనా బ్రిక్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవి అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు ఆహారం, ఇంధనం, ఆరోగ్యంవంటి కీలక రంగాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని పేర్కొంది. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బహుపాక్షికత, సమానత్వం, పరస్పర సహకారానికి బ్రిక్స్ ప్రాధాన్యం ఇచ్చింది.

**ఉగ్రవాదంపై కఠిన వైఖరి**

ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ ఉపేక్షించరాదని బ్రిక్స్ నేతలు స్పష్టం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదానికి మద్దతు, ఆర్థిక సహకారం, సీమాంతర ఉగ్రవాదం వంటి అంశాలపై కఠిన వైఖరి ప్రకటించారు. ముఖ్యంగా గత ఏడాది జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నేతలు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదానికి పాల్పడే వారితోపాటు వారికి మద్దతు ఇచ్చే వ్యక్తులు, సంస్థలపై కూడా చర్యలు అవసరమని స్పష్టం చేశారు. పహల్గాం దాడిని బ్రిక్స్‌వంటి విస్తృత అంతర్జాతీయ వేదికపై ఖండింపజేయడం భారత్‌కు ప్రత్యేకంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చాలా కాలంగా వ్యక్తం చేస్తున్న ఆందోళనకు ఇది అంతర్జాతీయ మద్దతును మరింత బలోపేతం చేసే పరిణామంగా భావిస్తున్నారు.

**గ్లోబల్ సౌత్‌కు పెద్దపీట**

భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో 'గ్లోబల్ సౌత్' దేశాల ప్రయోజనాలకు ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. ప్రపంచ పాలనా వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం పెరగాలని బ్రిక్స్ కోరింది. ఐరాస భద్రతా మండలి సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమని పేర్కొంది. ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతు మరింత బలంగా వినిపించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

2026లో బ్రిక్స్ 11 సభ్య దేశాలతో కొనసాగుతోంది. భారత్, చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతోపాటు ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ సభ్యులుగా ఉన్నాయి. ఈ దేశాల సమష్టి బలం ప్రపంచ జనాభాలో దాదాపు సగం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 26 శాతానికి సమానం. దీంతో బ్రిక్స్ ఇక కేవలం ఆర్థిక వేదిక మాత్రమే కాకుండా ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపగల శక్తిగా ఎదుగుతోంది.

**భారత్ దౌత్యానికి గుర్తింపు**

బ్రిక్స్‌లో ఇంత వైవిధ్యమైన దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం అంత తేలికైన విషయం కాదు. ఒకవైపు ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు, మరోవైపు ఇరాన్-యూఏఈ విభేదాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం.. ఇలా అనేక సవాళ్ల మధ్య భారత్ బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తోంది. అయినప్పటికీ సభ్య దేశాల మధ్య కనీస ఉమ్మడి అంశాలను గుర్తించి, వాటిపై ఏకాభిప్రాయం సాధించడం భారత్ దౌత్య సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో సమావేశమై పశ్చిమాసియా పరిస్థితులపై చర్చించారు. అన్ని సమస్యలకు చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కారం కనుగొనాలని భారత్ తన వైఖరిని పునరుద్ఘాటించింది. నౌకాయానం, వాణిజ్య స్వేచ్ఛ, సముద్ర మార్గాల భద్రత, నావికుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా పేర్కొంది.

**ఆర్థికంనుంచి ఏఐ వరకు..**

భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాకుండా ఆర్థిక, సాంకేతిక, ఆరోగ్య, ఇంధన, ఆహార భద్రత, కీలక సరఫరా వ్యవస్థలు, విపత్తుల నిర్వహణ వంటి రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడంపైనా సదస్సు దృష్టి పెట్టింది. కృత్రిమ మేధస్సువంటి నూతన సాంకేతిక రంగాల్లో సభ్య దేశాల మధ్య సమన్వయం పెరగాల్సిన అవసరాన్ని కూడా నేతలు గుర్తించారు. భారత్ అధ్యక్షతకు "బిల్డింగ్ ఫర్ రిజలెన్స్, ఇన్నొవేషన్, కోపరేషన్ అండ్ సస్టైనబిలిటీ" అనే థీమ్‌ను ఎంచుకుంది. స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతను కేంద్రంగా చేసుకుని బ్రిక్స్‌ను మరింత కార్యాచరణ ఆధారిత వేదికగా మార్చడమే లక్ష్యంగా భారత్ ముందుకు సాగింది. 2026లో భారత్ అధ్యక్షతన 25కి పైగా నగరాల్లో 350కుపైగా సమావేశాలు, ఉన్నతస్థాయి చర్చలు నిర్వహించినట్టు ప్రభుత్వం తెలిపింది.

**'భారత్ ఇన్నోవేట్స్'తో మరో ప్రత్యేకత**

సదస్సులో భాగంగా బ్రిక్స్ దేశాల నేతలు 'భారత్ ఇన్నోవేట్స్' ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. భారతదేశ సాంకేతిక సామర్థ్యం, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతిబింబించే ప్రదర్శనను వీక్షించారు. అనంతరం నేతలు కుటుంబ ఫొటోకు హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం బ్రిక్స్ సహకారాన్ని రాజకీయ, ఆర్థిక అంశాలకే పరిమితం చేయకుండా పర్యావరణం, సుస్థిర అభివృద్ధి, ప్రజల మధ్య సంబంధాలకు విస్తరించాలన్న భారత ఆలోచనను ప్రతిబింబించింది.

మొత్తంగా చూస్తే.. విభేదాలు లేని కూటమి కాదు బ్రిక్స్. ప్రయోజనాలు వేర్వేరు.. రాజకీయ వైఖరులు వేర్వేరు.. అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలు కూడా భిన్నమే. అయినప్పటికీ ఉమ్మడి ప్రయోజనాల కోసం ఒకే ప్రకటనపై ఏకాభిప్రాయం సాధించడం సదస్సు ప్రత్యేకత. పశ్చిమాసియా యుద్ధం నుంచి వాణిజ్య టారిఫ్‌ల వరకు, ఉగ్రవాదం నుంచి గ్లోబల్ గవర్నెన్స్ వరకు కీలక అంశాలపై ఢిల్లీ నుంచి బ్రిక్స్ ఇచ్చిన సందేశం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా ఇరాన్, యూఏఈవంటి విభిన్న వైఖరులు కలిగిన దేశాలను ఒకే డిక్లరేషన్‌పైకి తీసుకురావడం భారత్ దౌత్యానికి మరోసారి పరీక్షగా మారగా.. ఆ పరీక్షలో న్యూఢిల్లీ విజయం సాధించినట్టయింది.

## ఐరోపా దేశాలను మేము బెదిరించడం లేదు: పుతిన్



బ్రిక్స్ సదస్సు 2026 సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా ఎప్పుడూ ఐరోపాను బెదిరించలేదని.. భవిష్యత్తులోనూ బెదిరించబోదన్నారు. కానీ తమ దేశ ప్రయోజనాలకు, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటో విస్తరణ, ఐరోపా దేశాల జోక్యంవల్లే ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతోందంటూ వ్యాఖ్యానించారు. 'ఐరోపా దేశాలను బెదిరించాలని మేం ఎందుకు అనుకుంటాం? రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయి. ఆ తర్వాత జరిగిందంతా రష్యన్ ఫెడరేషన్ సమ్మతితోనే జరిగింది. కానీ ఐరోపా దేశాల నేతలు ఇప్పుడు ఉక్రెయిన్‌లోకి మరింత మంది సైన్యాన్ని పంపడానికి చర్చలు జరుపుతున్నారు. అంటే వారు మాతో యుద్ధాన్ని కోరుకుంటున్నారు. వారివల్లే యుద్ధం కొనసాగుతోంది. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో.. ప్రపంచ దేశాల ఇంధన, ఆహార భద్రతకు సహకరించడానికి రష్యా సిద్ధంగా ఉంది. అంతేకాకుండా పర్యాటకం, పరిశ్రమలు, వాణిజ్యంవంటి రంగాల్లో ఆసక్తికర కార్యక్రమాలకు రష్యా తలుపులు తెరిచే ఉంటాయి. బ్రిక్స్ దేశాలన్నింటికీ చైతన్యవంతమైన, శక్తిమంతమైన దేశీయ మార్కెట్లు ఉన్నాయి. బ్రిక్స్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు. అదే విధంగా యావత్ ప్రపంచంతో కలిసి పనిచేయడానికి మాస్కో సిద్ధంగా ఉంది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం' అని పుతిన్ పేర్కొన్నారు.

## 'బ్రిక్స్' ఎవ్వరికీ వ్యతిరేకి కాదు: మోదీ




ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోన్న సంఘర్షణలకు బ్రిక్స్ దేశాలు పరిష్కారం చూపించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఇకనుంచి నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. ప్రపంచానికి నియమాలు నిర్దేశించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఢిల్లీలోని భారత మండపం వేదికగా జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో ప్రారంభోపన్యాసం చేసిన ఆయన.. ఏఐ, సైబర్ స్పేస్, బయోటెక్నాలజీ రంగాల్లో సభ్యదేశాలు పరస్పరం సహకరించుకోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని, అయినప్పటికీ ఇది ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదన్నారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు అమెరికాతోపాటు పాశ్చాత్య దేశాలకు ఓ సందేశంగా నిపుణులు భావిస్తున్నారు. "బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ప్రజలకు మనం భరోసా కల్పించాలి. కష్టాల్లో ఉన్నప్పుడు ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. ప్రస్తుత ప్రపంచ పాలనా నిర్మాణం ఓ పిరమిడ్‌లా కనిపిస్తోంది. అధికారం, నిర్ణయాలు తీసుకోవడం అనేది శిఖర భాగంలో కేంద్రీకృతమై ఉందగా.. దిగువన ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితం అవుతున్నాయి. ఆ నిర్ణయాలను రూపొందించడంలో వీటి పాత్ర పెద్దగా ఉండటం లేదు. ప్రపంచ సంక్షోభాలలో ముందువరుసలో ఉన్న గ్లోబల్ సౌత్.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మాత్రం వెనకబడి ఉంది. ఇకపై ప్రతి సభ్య దేశం భాగస్వామిగా మారి.. గళం వినిపించాలి. ఇందుకోసం చేసే ప్రతి ప్రయత్నం మానవాభివృద్ధి కోసమే ఉండాలి. వచ్చే సదస్సు నాటికి కొత్త సంస్కరణలతో సిద్ధం కావాలి. మరోవైపు ఐరాస భద్రతామండలిలో సంస్కరణలు చేపట్టాలి. ఆలస్యం చేయకూడదు. కాలానికి అనుగుణంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. పలు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలి" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# సిరియా జైల్లో అగ్నికీలలు

**ఖైదీల తిరుగుబాటు.. ఏడుగురు సజీవ దహనం - డజన్ల కొద్దీ ఖైదీలకు తీవ్ర అస్వస్థత**

ఉత్తర సిరియాలోని అలెప్పో నగరంలో ఉన్న ఐన్ అల్ అరబ్ జైలులో ఖైదీల మధ్య చెలరేగిన అల్లర్లతో అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో ఏడుగురు ఖైదీలు మరణించగా, డజన్లకొద్దీ పొగపీల్చడం వల్ల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ జైలులో ఉన్న కొంతమంది ఖైదీలను అలెప్పో నగరంలోని మరో జైలుకు తరలించేందుకు అధికారులు నిర్ణయించారు. విషయం తెలిసిన ఖైదీలు అల్లర్లకు దిగారు. అదే సమయంలో తమ గదులకు నిప్పు పెట్టారు. మంటలు వేగంగా ఇతర గదులకు వ్యాపించడంతో ఏడుగురు ఖైదీలు సజీవ దహనమవ్వగా, డజన్ల కొద్దీ పొగవల్ల ఊపిరాడక తీవ్ర అస్వస్థతకు గురయ్యారని అంతర్జాతీయ వార్తాసంస్థలు వెల్లడించాయి. ఐన్ అల్ అరబ్ ప్రాంతం కుర్దిష్, అరబ్బ్ మధ్య ఉద్రిక్తతకు కేంద్ర బిందువుగా ఉంటూ వస్తుంది. వీరి మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఈ అల్లర్లు చెలరేగాయి. ఈ ప్రాంతంలోని భద్రతా విషయాల్లో మార్పులు చేపడుతున్నారు. దీంతో సిరియన్ డెమొక్రటిక్ ఫోర్సెస్ రద్దయిన తరువాత కూడా ఈ జైలు పాత సిబ్బంది, కుర్దిష్ ఫైటర్ల నిర్వహణలో కొనసాగుతుంది.



సిరియా అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీన్ని పూర్తిగా తన చేతుల్లోకి తీసుకోలేదు. దీంతో ఈ అల్లర్లు జరిగాయి.

# యుద్ధంతో ప్రపంచానికి నష్టమే!

- **పశ్చిమాసియా సంక్షోభానికి ముగింపు పలకాలి**
- **బ్రిక్స్ దేశాలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపు**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ఆ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అన్నారు. ఈ యుద్ధం అంతర్జాతీయ సమాజ ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఘర్షణలు, అంతర్జాతీయ పాలన, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై బ్రిక్స్ నేతలు చర్చిస్తున్న సమయంలో జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

పశ్చిమాసియా దేశాల సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే చర్యలను బ్రిక్స్ సభ్య దేశాలు వ్యతిరేకించాలని జిన్‌పింగ్ సూచించారు. ప్రస్తుతం అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రపంచ శాంతి, సుస్థిరత కోసం ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న సంక్షోభానికి ముగింపు పలికేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పరస్పర సహకారం, స్వేచ్ఛాయుత వాణిజ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే కృత్రిమ మేధస్సు రంగంలో సహకారాన్ని బలోపేతం చేయాలని బ్రిక్స్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఈ నూతన సాంకేతిక రంగంలో సభ్య దేశాల మధ్య మరింత సమన్వయం అవసరమని నొక్కి చెప్పారు.



# ఇరాన్‌పై యుద్ధం.. గెలిచేందుకే!



- **అణ్వాయుధం దక్కకుండా అడ్డుకుంటాం..**
- **అమెరికాకు మరో అవకాశం లేదన్న ట్రంప్**

ఇరాన్‌పై యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్థించుకున్నారు. అల్‌ఖైదా ఉగ్రసంస్థ అమెరికాపై 2001లో నిర్వహించిన ఉగ్రదాడికి 25 ఏళ్లు నిండిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియా ఉద్రిక్తతలను ప్రస్తావించారు. "నాడు ఉగ్రవాదంపై జరిగిన పోరులో పాల్గొన్న ప్రతి అమెరికా సైనికుడికి సెల్యూట్ చేస్తున్నాను. ఇప్పుడు ప్రపంచంలో ఉగ్రవాదానికి నంబర్ వన్ స్పాన్సరర్‌గా ఉన్న ఇరాన్‌కు ఎప్పటికీ అణ్వాయుధం దక్కకుండా మా సైనికులు కృషి చేస్తున్నారు. మేం గెలిచేందుకే పోరాడుతున్నాం. మా దగ్గర మరో అవకాశం లేదు. అందుకే నేటికీ మేం యుద్ధం చేస్తున్నాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# రాత్రికి రాత్రే వెనక్కెళ్లిన సముద్రం!

- **23 కి.మీ. మేర తగ్గిన నీటిమట్టం..**
- **సునామీ కాదు, సహజ ప్రక్రియేనన్న నిపుణులు**

అర్జెంటీనాలో రాత్రికి రాత్రే సముద్రం వెనక్కి వెళ్లిపోయిందంటూ వైరల్ అవుతున్న దృశ్యాలు స్థానికులను, పర్యాటకులను ఆశ్చర్యానికి గురిచేశాయి. అయితే ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, తాత్కాలిక సహజ ప్రక్రియేనని నిపుణులు స్పష్టం చేశారు. మార్ డెల్ ప్లాటా తీరంలో అట్లాంటిక్ మహాసముద్రం నీరు సుమారు 23 కిలోమీటర్ల మేర వెనక్కి తగ్గినట్టు వార్తలు వచ్చాయి. దీంతో సాధారణంగా నీటిలో మునిగి ఉండే 'రెస్టింగా డెల్ ఫారో' అనే భారీ శిలా ప్రదేశం పూర్తిగా బయటపడింది.

సముద్రం వెనక్కి వెళ్లడంతో తీరంలో పడవలు నిలిచిపోవడం, సముద్రగర్భం బయటపడటం వంటి దృశ్యాలు వైరల్‌గా మారాయి. దీంతో సముద్రం



ఎండిపోయిందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అయితే బలమైన గాలులు తీరంనుంచి సముద్రం వైపు వీయడం, అదే సమయంలో సముద్రపు పోటు తక్కువగా ఉండటం వల్ల నీరు తాత్కాలికంగా వెనక్కి వెళ్లిందని నిపుణులు వివరించారు. కొన్ని గంటల్లోనే నీటిమట్టం తిరిగి సాధారణ స్థాయికి చేరుకుంది. భూకంపం తర్వాత సముద్రం వేగంగా వెనక్కి వెళ్లి, భారీ అలలతో తిరిగి విరుచుకుపడితేనే అది సునామీకి సంకేతంగా పరిగణిస్తారు. ఇక్కడ అలాంటి పరిస్థితి లేకపోవడంతో సునామీ ముప్పు లేదని నిపుణులు స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితుల కారణంగా జరిగిన సహజ మార్పును సముద్రం అదృశ్యమైన ఘటనగా ప్రచారం చేయడం తప్పుదోవ పట్టించేదేనని తెలిపారు.

# రష్యాపై ఆంక్షలు.. భారత్‌కు టారిఫ్ సెగ?

**- చమురు కొనుగోలు చేసే దేశాలపై భారీ సుంకాలకు అమెరికా సిద్ధం**




రష్యాపై ఆంక్షలు కఠినతరం చేసే బిల్లుపై అమెరికా ప్రతినిధుల సభ సోమవారం ఓటింగ్ చేపట్టేందుకు సిద్ధమైంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై టారిఫ్‌లు విధించేలా అమెరికా ప్రత్యేక బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. 'లిండ్సే గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ 2026'ను అమెరికా సెనెట్ గత నెలలో భారీ మెజారిటీతో ఆమోదించింది. ఈ బిల్లును డెమోక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది ట్రంప్‌నకు విస్తృతమైన అధికారాలను ఇస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. రష్యా నుంచి పెద్దఎత్తున ఇంధనం కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై టారిఫ్ భారం పడే అవకాశం ఉంది. భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపైనా ప్రభావం పడొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు తాము అందించే మద్దతు విషయంలో వెనకడుగు వేయబోమని డెమొక్రటిక్ నేతలు పునరుద్ఘాటించారు. అయితే ఈ బిల్లు మేలుకంటే కీడే ఎక్కువ చేస్తుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికన్లపైనా ధరల భారం పెరుగుతుందని హెచ్చరించారు. మరోవైపు రష్యా ఆంక్షల బిల్లును ఆమోదించాలని సెనెట్ డెమొక్రటిక్ సభ్యురాలు జీన్ షహీన్ కోరడం గమనార్హం. పుతిన్ యుద్ధంతో ఉక్రెయిన్‌లోని అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. క్రెమ్లిన్ ఆదాయాన్ని దెబ్బతీసే ఈ బిల్లును ఆమోదించి, పుతిన్‌ను చర్చలకు తీసుకురావాలని ఆమె కోరారు.

**పెళ్లికి నో చెప్పిందని..**

# వెంటాడి మరీ కాల్చేశాడు!

**- కోర్టు ఆదేశాలనూ లెక్కచేయని యువకుడు..**
**- భారత సంతతి మహిళ దారుణ హత్య**



అమెరికాలో భారత సంతతికి చెందిన 38 ఏళ్ల షాలిని ఠాకూర్ దారుణ హత్యకు గురయ్యారు. కాలిఫోర్నియాలోని సాక్రమెంటోలో గత మంగళవారం 22 ఏళ్ల రోహిత్ ఆమెను కాల్చి చంపాడు. అనంతరం పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెస్టారెంట్‌లో వెయిట్రెస్‌గా పనిచేసే షాలిని భర్త రెండేళ్ల క్రితం మరణించాడు. ఆమెకు చిన్నారి కొడుకున్నాడు. తల్లితో కలిసి ఉంటున్న ఆమెను కొంతకాలం క్రితం రోహిత్ రెస్టారెంట్ వద్ద చూశాడు. ఆమెపై ఇష్టం పెంచుకున్న అతడు పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పాడు. అయితే తమ మధ్య 16 ఏళ్ల వయసు తేడా ఉండటంతో షాలిని అతడి ప్రతిపాదనను తిరస్కరించింది. అయినప్పటికీ రోహిత్ ఆమెను వేధించడం ఆపలేదు. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఆమెను వెంటాడటం, కారు టైర్లలో గాలి తీయడం, లొకేషన్ ట్రాకింగ్ పరికరం అమర్చడం వంటి చర్యలకు పాల్పడ్డాడు. అంతేకాకుండా ఆమె ఇంటికి డూప్లికేట్ కీ తయారు చేయించుకుని లోపలికి ప్రవేశించేవాడు. దీంతో షాలిని కోర్టును ఆశ్రయించగా, ఆమెకు దూరంగా ఉండాలని రోహిత్‌ను కోర్టు ఆదేశించింది. అయినా అతడి వేధింపులు కొనసాగాయి. మంగళవారం షాలినిని వెంబడించిన రోహిత్.. ఆమె పారిపోయేందుకు ప్రయత్నించినా వదల్లేదు. పిస్టల్‌తో కాల్పులు జరిపి, కిందపడిన తర్వాత దగ్గరకు వెళ్లి మరోసారి కాల్చాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. కేసు నమోదు చేసిన పోలీసులు అతడి కోసం గాలిస్తుండగా హైవేపై కారును గుర్తించారు. పోలీసులు చుట్టుముట్టడంతో కారు ఢీకొని ఆగిపోయింది. కారులో పరిశీలించగా రోహిత్ తన పిస్టల్‌తో కాల్చుకుని అప్పటికే ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు.



## భళా.. నిర్భయ్ చౌదరి

### భారత అథ్లెటిక్స్‌లో సంచలనం

- కోచ్ లేకుండానే జాతీయ రికార్డు
- 71.02 మీటర్ల హ్యామర్ త్రోతో భళా
- యూట్యూబ్ వీడియోలే గురువుగా ఎదిగిన నిర్భయ్

భారత అథ్లెటిక్స్‌లో 21 ఏళ్ల నిర్భయ్ చౌదరి సంచలనం సృష్టించాడు. న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఇండియన్ అథ్లెటిక్స్ సిరీస్ ఫైనల్లో పురుషుల హ్యామర్ త్రోలో 71.02 మీటర్ల దూరం విసిరి కొత్త జాతీయ రికార్డు నెలకొల్పాడు. 2016లో నీరజ్ కుమార్ నెలకొల్పిన 70.73 మీటర్ల రికార్డును దాదాపు దశాబ్దం తర్వాత బద్దలు కొట్టాడు. ఈ ప్రదర్శనలో మరో విశేషం ఏమిటంటే.. నిర్భయ్‌కు ప్రొఫెషనల్ కోచ్ లేదు. యూట్యూబ్‌లోని శిక్షణ వీడియోలను చూసుకుంటూ తన సాధనను తానే రూపొందించుకున్నాడు. అంతర్జాతీయ స్థాయి శిక్షణ సదుపాయాలు, కోచ్‌ల కొరత మధ్య స్వీయ శిక్షణతో జాతీయ రికార్డు నెలకొల్పడం అతడి విజయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది. ఏషియన్ గేమ్స్‌కు సిద్ధమవుతున్న డామ్నీత్ సింగ్, ప్రవీణ్ కుమార్ వంటి అగ్రశ్రేణి హ్యామర్ త్రోయర్ల పోటీ మధ్య నిర్భయ్ ఈ ఘనత సాధించాడు. అంతేకాదు, అధికారిక డోపింగ్ నియంత్రణ లేకపోవడంతో గుర్తింపు పొందని 72.86 మీటర్ల త్రోను పక్కన పెడితే.. అధికారికంగా 71 మీటర్ల మార్కును దాటిన తొలి భారతీయుడిగా నిర్భయ్ నిలిచాడు. ఇది భారత అథ్లెటిక్స్‌లో కొత్తతరం ఎదుగుదలకు సంకేతంగా భావించవచ్చు. ముఖ్యంగా పెద్ద పేర్లు, ఖరీదైన శిక్షణ వ్యవస్థలు లేకపోయినా ప్రతిభ, పట్టుదల ఉంటే అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని నిర్భయ్ ప్రయాణం చెబుతోంది. నీరజ్ చోప్రా తర్వాత భారత అథ్లెటిక్స్‌లో ఫీల్డ్ ఈవెంట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో.. ఇలాంటి యువ ప్రతిభ వెలుగులోకి రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# 23 ఏళ్ల షెల్టన్ సంచలనం

- యూఎస్ ఓపెన్ పురుషుల విభాగం.. జ్వెరెవ్‌తో ఫైనల్‌కు
- 23 ఏళ్ల అమెరికన్ ముందున్న చారిత్రక అవకాశం



యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో అమెరికాకు చెందిన 23 ఏళ్ల బెన్ షెల్టన్ సంచలనం సృష్టించాడు. తోటి అమెరికన్ ఫ్రాన్సిస్ టియాఫోను 4-6, 6-3, 6-3, 7-5తో ఓడించి తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌కు చేరాడు. మరో సెమీఫైనల్లో టాప్ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్.. రష్యా ఆటగాడు కరెన్ ఖచనోవ్‌ను ఓడించి ఫైనల్ బెర్త్ దక్కించుకున్నాడు. దీంతో ఆదివారం జరిగే ఫైనల్లో షెల్టన్-జ్వెరెవ్ తలపడనున్నారు. షెల్టన్ విజయానికి మరో ప్రత్యేకత ఉంది. 1972లో ఆర్థర్ యాష్ తర్వాత యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు చేరిన తొలి బ్లాక్ అమెరికన్ ఆటగాడిగా అతడు చరిత్ర సృష్టించాడు. అంతేకాదు.. 1996లో మలైవాయి వాషింగ్టన్ తర్వాత గ్రాండ్‌స్లామ్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు చేరిన తొలి బ్లాక్ అమెరికన్ కూడా అతడే. అమెరికన్ పురుషుల టెన్నిస్‌కు ఈ ఫైనల్ ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. 2003లో ఆండీ రాడిక్ తర్వాత ఏ అమెరికన్ పురుష ఆటగాడూ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలవలేదు. అంటే 23 ఏళ్ల నిరీక్షణకు షెల్టన్ తెరదించే అవకాశముంది. అయితే అతడి ముందున్నది జ్వెరెవ్. ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా ఉన్న జర్మన్ స్టార్ తన రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం బరిలోకి దిగుతున్నాడు. షెల్టన్ ఇప్పటికే ఈ టోర్నీలో కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించి తన సత్తా చాటాడు. సెమీఫైనల్లో టియాఫోపై 20 ఏస్‌లు సంధించి, నాలుగు సెట్ల పోరులో ఒత్తిడిని తట్టుకుని నిలిచాడు. ఇప్పుడు జ్వెరెవ్‌ను ఓడిస్తే.. అమెరికన్ టెన్నిస్‌కు కొత్త హీరోగా అవతరించడంతోపాటు తన తొలి గ్రాండ్‌స్లామ్ కిరీటాన్ని అందుకుంటాడు.

## సచిన్‌ను దాటి..
## రికార్డుల 'రూట్'లో రారాజు

- 69వ టెస్టు హాఫ్ సెంచరీతో కొత్త చరిత్ర
- ఎడ్జ్‌బాస్టన్‌లోనూ వెయ్యి పరుగుల మైలురాయి



ఎడ్జ్‌బాస్టన్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. అయితే ఈ విజయానికి మించి ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ సాధించిన రికార్డులే క్రికెట్ ప్రపంచంలో ప్రధాన చర్చగా మారాయి. రెండో ఇన్నింగ్స్‌లో రూట్ 62 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చడమే కాకుండా.. టెస్టు చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు.

పాకిస్థాన్ నిర్దేశించిన 130 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ 2 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రూట్, జోర్డాన్ కాక్స్ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. రూట్ 62 పరుగులతో అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించాడు. ఈ అర్ధశతకంతో అతడి టెస్టు హాఫ్ సెంచరీల సంఖ్య 69కి చేరింది. దీంతో భారత దిగ్గజం సచిన్ తెందుల్కర్ పేరిట ఉన్న 68 అర్ధశతకాల రికార్డును రూట్ అధిగమించాడు. సచిన్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 హాఫ్ సెంచరీలు చేయగా.. రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే 69 అర్ధశతకాలు సాధించడం విశేషం. ఈ జాబితాలో శివనారాయణ్ చందర్పాల్ 66, అలెన్ బోర్డర్, రాహుల్ ద్రావిడ్ 63, రికీ పాంటింగ్ 62 హాఫ్ సెంచరీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇదే మ్యాచ్‌లో రూట్ మరో అరుదైన మైలురాయినీ అందుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో 1,000 టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. అంతకుముందే లార్డ్స్‌లో 2,203, మాంచెస్టర్‌లో 1,128, ఓవల్‌లో 1,050 పరుగులు సాధించిన రూట్.. ఇప్పుడు నాలుగో వేదికలోనూ వెయ్యి పరుగుల మార్కును దాటాడు. దీంతో నాలుగు వేర్వేరు మైదానాల్లో 1,000కుపైగా టెస్టు పరుగులు చేసిన జాక్వెస్ కలిస్, రికీ పాంటింగ్‌ల సరసన చేరాడు.

35 ఏళ్ల రూట్ ప్రస్తుతం టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో 14,278 పరుగులతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. 15,921 పరుగులతో సచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఒకప్పుడు సచిన్ రికార్డులు అందనంత ఎత్తులో ఉన్నాయని భావించిన క్రికెట్ ప్రపంచానికి.. ఇప్పుడు రూట్ ఒక్కొక్కటిగా ఆ మైలురాళ్లను చేరుకుంటుండటం ఆసక్తికర పరిణామంగా మారింది. హాఫ్ సెంచరీల రికార్డును అధిగమించిన రూట్.. ఇక సచిన్ అత్యధిక టెస్టు పరుగుల రికార్డుపై ఎంతవరకు దూసుకెళ్తాడన్నదే ఆసక్తికరం.

## ఎనిమిదో టైటిల్‌కు భారత్.. అడ్డుగా శ్రీలంక!

**2024 ఫైనల్ ఓటమికి బదులు తీర్చుకుంటుందా? - టీ20 ఆసియా కప్‌లో మరోసారి ఆసక్తికర సమరం**

మహిళల ఆసియా కప్‌లో అసలైన సమరానికి రంగం సిద్ధమైంది. ఆదివారం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే ఫైనల్లో భారత్-శ్రీలంక తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటివరకు రెండు జట్లూ అజేయంగా నిలవడంతో తుది పోరు మరింత రసవత్తరంగా మారింది. బలాబలాలు, ఇటీవలి ప్రదర్శనలను చూస్తే టీమ్ ఇండియాదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌ను 40 పరుగులతో ఓడించి భారత్ ఫైనల్ చేరింది. శఫాలీ వర్మ 168 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా ఉండగా.. స్మృతి మంధాన 154 పరుగులతో ఆమెకు అండగా నిలుస్తోంది. ఇద్దరూ 169కుపైగా స్ట్రైక్‌రేట్‌తో చెలరేగుతుండటం భారత బ్యాటింగ్ బలానికి నిదర్శనం.

అయితే శ్రీలంకను మాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. పాకిస్థాన్‌తో సెమీఫైనల్లో 33/4కి కుప్పకూలిన దశనుంచి అద్భుతంగా పుంజుకుని నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంతేకాదు.. 2024లో ఇదే టీ20 ఫార్మాట్‌లో భారత్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి తొలిసారి ఆసియా కప్‌ను ముద్దాడిన జట్టు అదే. 2022 ఫైనల్లో భారత్ ఎనిమిది వికెట్లతో గెలిచింది. ఇప్పుడు వరుసగా మూడోసారి భారత్-శ్రీలంక ఫైనల్లో



తలపడుతుండటం మరో విశేషం. ఇప్పటివరకు జరిగిన ఆరు ఫైనళ్లలో భారత్ ఐదుసార్లు, శ్రీలంక ఒక్కసారి విజేతలుగా నిలిచాయి. మొత్తంగా భారత్ ఏడు ఆసియా కప్ టైటిళ్లతో అగ్రస్థానంలో ఉంది. కాబట్టి ఈసారి గెలిస్తే ఎనిమిదో టైటిల్ భారత్ ఖాతాలో చేరుతుంది. మరోవైపు డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక వరుసగా రెండోసారి కప్పును ముద్దాడాలని పట్టుదలగా ఉంది. 2024లో ఎదురైన చేదు అనుభవానికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు.. టీ20 ఫార్మాట్‌లో తమ ఆధిపత్యాన్ని చాటుకోవాలని హర్మన్‌ప్రీత్ కౌర్ సేన భావిస్తోంది. రికార్డు ఎనిమిదో టైటిల్ భారత్‌దా? లేక శ్రీలంక మరోసారి షాక్ ఇస్తుందా? సమాధానం ఆదివారం దుబాయ్‌లో తేలనుంది.

## పాక్‌కు వైట్‌వాష్!

**కోచ్‌లు మారినా.. కథ మారలేదు - ఇంగ్లాండ్ చేతిలో 8 వికెట్ల పరాజయం**



ఇంగ్లాండ్ గడ్డపై పాకిస్థాన్ జట్టుకు వైట్‌వాష్ తప్పలేదు. మూడు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన పాక్.. మూడో టెస్టులోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని చేసిన ప్రయోగాలన్నీ విఫలమయ్యాయి. హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్‌లపై వేటు వేయడంతోపాటు ఏకంగా ఏడుగురు ఆటగాళ్లను జట్టునుంచి తప్పించి కొత్తవారికి అవకాశమిచ్చినా ఫలితం మారలేదు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన మూడో టెస్టులో ఆతిథ్య ఇంగ్లాండ్ 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించి సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది.

తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ కేవలం 133 పరుగులకే ఆలౌట్ కావడంతో మ్యాచ్‌పై ఇంగ్లాండ్ పట్టు సాధించింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో పాక్ బ్యాటర్లు కాస్త ప్రతిఘటించారు. కెప్టెన్ షాన్ మసూద్, సల్మాన్ అలీ ఆఘా తదితరుల పోరాటంతో పాకిస్థాన్ 449 పరుగులు చేసింది. దీంతో ఇంగ్లాండ్ ముందు 130 పరుగుల లక్ష్యం నిలిచింది. నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు బెన్ డకెట్, ఎమిలియో గే డకౌట్ కావడంతో 2 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత జోర్డాన్ కాక్స్, జో రూట్ అద్భుతంగా ఆడారు. కాక్స్ 59, రూట్ 62 పరుగులతో అజేయ అర్ధశతకాలు సాధించడంతో ఇంగ్లాండ్ కేవలం 24.2 ఓవర్లలో 2 వికెట్లకు 130 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో ముగించింది. మరోవైపు పాకిస్థాన్ మాత్రం భారీ మార్పులు చేసినా ఫలితాన్ని మార్చుకోలేకపోయింది. ఇంగ్లాండ్ విజయంతోపాటు రూట్ రికార్డులు వెలుగులోకి రాగా.. ఎన్ని ప్రయోగాలు చేసినా పాకిస్థాన్‌కు మాత్రం పరాభవమే మిగిలింది.

చైతన్య రథం సినిమా
ఆదివారం 13 సెప్టెంబర్ 2026 X

# ఏది ముందు? ఏది వెనుక?





మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'విశ్వంభర' విడుదలపై మరోసారి చర్చ మొదలైంది. ఎన్నో వాయిదాల తర్వాత సినిమాను వచ్చే సంక్రాంతి బరిలో దించేందుకు చిత్రబృందం ప్రయత్నిస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. భారీస్థాయిలో తెరకెక్కుతున్న చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఆలస్యం కావడంతో విడుదల పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే.

చిరంజీవి-వశిష్ట కాంబినేషన్‌లో తెరకెక్కిన సోషియో ఫాంటసీ చిత్రంపై మొదటి నుంచీ భారీ అంచనాలున్నాయి. చిరంజీవిని ఇంతకుముందెన్నడూ చూడని విధంగా చూపించేందుకు దర్శకుడు వశిష్ఠ ప్రయత్నిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ప్రస్తుతం కీలకమైన వీఎఫ్ఎక్స్ పనులు చివరి దశకు చేరుకున్నాయనే ప్రచారం నేపథ్యంలో సంక్రాంతి 2026 విడుదలపై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఇదే సమయంలో సినిమా ఓటీటీ హక్కులపై కూడా చర్చలు తుది దశకు చేరుకున్నట్టు సమాచారం. అయితే భాగస్వామి, ఒప్పంద విలువపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. మరోవైపు ఇప్పటికే చిరంజీవి నటిస్తున్న 'కాకా'ను సంక్రాంతి విడుదలగా ప్రకటించారు. దీంతో 'విశ్వంభర' కూడా అదే రేసులోకి వస్తే రెండు మెగా సినిమాలను ఒకేసారి విడుదల చేయడం సాధ్యమవుతుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఒకవేళ 'విశ్వంభర'కు సంక్రాంతి రిలీజ్ ఖరారైతే.. 'కాకా' విడుదల తేదీలో మార్పు ఉండొచ్చనే ప్రచారం కూడా సాగుతోంది. అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ వార్తలను కేవలం ఇండస్ట్రీ ప్రచారంగానే చూడాల్సి ఉంటుంది.

## ఏకె 47.. టీజర్ వచ్చేసింది



విక్టరీ వెంకటేష్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం'. తాజాగా సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ విషయానికి వస్తే.. ఇది పూర్తిగా మిడిల్ క్లాస్ ఫ్యామిలీ జోనర్‌లో తెరకెక్కుతున్నట్టు కనిపిస్తోంది. వెంకటేష్ ఇందులో 'చిట్టిబాబు' పాత్రలో కనిపించనున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, త్రివిక్రమ్ మార్క్ మాటలతోపాటు మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌ను టీజర్‌లో హైలైట్ చేశారు. ఆదర్శ కుటుంబం అనే పేరుకు తగ్గట్టుగా ఇంట్లోని పరిస్థితులు, వాటిచుట్టూ జరిగే ఆసక్తికర పరిణామాలను టీజర్‌లో చూపించారు. చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుండగా, నారా రోహిత్, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్ రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాక్‌స్టార్ ఎస్ థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సినిమాను అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## రివ్యూలతో సినిమాను తగ్గించగలరా?

రివ్యూలతో సినిమాల స్థాయిని తగ్గించలేరని నిర్మాత ప్రణయ్ రెడ్డి అన్నారు. ఆయన నిర్మించిన 'రోమాంచకం' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమాపై వచ్చిన విమర్శల గురించి మాట్లాడిన ప్రణయ్.. ఒక ప్రాజెక్టును ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం వెనక ఎంతో మంది కష్టం ఉంటుందని తెలిపారు. తాను నిర్మాతగా వ్యవహరిస్తోన్న అప్‌కమింగ్ చిత్రం 'స్పిరిట్' గురించి ఆయన ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. "నిర్మాణ రంగంలో ఉన్నవారికే.. ఆ కష్టాలు తెలుస్తాయి. రైటర్ రాసిన కథను తెరపైకి తీసుకురావడానికి దర్శకుడు ఎంత కష్టపడతాడో, షూటింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో అందరికీ అర్థం కావు. 'రోమాంచకం' సినిమా రివ్యూ విషయంలో కొందరు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు వ్యవహరించారు. వారికి నిజంగా అంత సామర్థ్యముంటే, రాబోయే 'స్పిరిట్' స్థాయిని తగ్గించగలరా?' అని ప్రణయ్ సవాల్ విసిరారు. హైవోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' విడుదలకు ముందే వార్తల్లో నిలుస్తోంది. మొదట ఈ సినిమాకు దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రీని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీశాయి. ప్రభాస్ హీరోగా సందీప్ వంగా రూపొందిస్తోన్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానున్న విషయం తెలిసిందే.






## రేణుదేశాయ్ కొత్త ప్రాజెక్టు.. కాశీమజిలీ

రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వరరావు'లో చివరిసారిగా తెరపై కనిపించారు రేణూదేశాయ్. దాదాపు మూడేళ్ల విరామం తరువాత మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రతి ఆదివారం ఈటీవీ విన్ 'కథాసుధ'ను అందిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా రూపొందిన 'కాశీ మజిలీ' చిత్రంలో ఆమె ప్రధాన పాత్రలో నటించారు. 'కొన్ని ప్రేమకథలకు మరో అవకాశం దక్కాలి' అనే థీమ్‌తో ఇది తెరకెక్కింది. యమున కిశోర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెప్టెంబరు 13న ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో విడుదల చేసిన ట్రైలర్, అందులోని సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి

## సుక్కూ ప్రాజెక్టుకు దేవీశ్రీ దూరమా?



టాలీవుడ్‌లో అత్యంత విజయవంతమైన కాంబినేషన్లలో ఒకటైన డైరెక్టర్ సుకుమార్, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌ల సుదీర్ఘ ప్రయాణానికి బ్రేక్ పడిందనే వార్త ప్రస్తుతం ఫిల్మ్‌నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'ఆర్‌సీ17' నుంచి దేవిశ్రీ ప్రసాద్ తప్పుకున్నట్టు లేదా మేకర్స్ ఆయనను మార్చాలని చూస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. సుకుమార్ కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన ప్రతీ చిత్రానికి సంగీతం అందించిన డీఎస్పీ, ఈ ప్రాజెక్ట్‌కు దూరమవడానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. 'పుష్ప-2' సమయంలో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రీ-రికార్డింగ్ విషయంలో తలెత్తిన కొన్ని క్రియేటివ్ విభేదాలు, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థతో మనస్పర్థలు వచ్చినట్టు సమాచారం. అలాగే దేవిశ్రీ ప్రసాద్ ప్రస్తుతం హీరోగా నటిస్తూ బిజీగా ఉండటం, డేట్ల సర్దుబాటు సమస్యలు కూడా ఇందుకు మరో కారణమని ప్రచారం జరుగుతోంది. మరోవైపు 'రంగస్థలం' వంటి చారిత్రాత్మక హిట్ తర్వాత చరణ్-సుకుమార్ కాంబో వస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. డీఎస్పీ స్థానంలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ లేదా 'ధురంధర్' ఫేమ్ శాశ్వత్ సచ్‌దేవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వస్తేనే పూర్తి స్పష్టత రానుంది.



## ఫినిషింగ్‌లో 'సంబరాల ఏటిగట్టు'

మెగా యంగ్ హీరో సాయి దుర్గ తేజ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. దర్శకుడు రోహిత్ కేపీ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం అభిమానులు చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు. గత ఏడాదిలోనే రావాల్సిన సినిమా పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ఫైనల్ వర్క్ మొదలవడంతో.. సంక్రాంతి బరిలో సినిమా రావడం పక్కా అనే సంకేతాలు వచ్చేశాయి. సాయి దుర్గ తేజ్ స్వయంగా డబ్బింగ్ పనులను ప్రారంభించిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. డబ్బింగ్ స్టూడియోలో పూజా కార్యక్రమాలకు సంబంధించిన వీడియోను షేర్ చేయడంతో అభిమానుల్లో జోష్ మొదలైంది. భారీ యాక్షన్‌తో తెరకెక్కుతున్న సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉండగా.. తేజ్ కొత్త అవతార్‌లో కనిపించనున్నాడనే ప్రచారం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఐశ్వర్య లక్ష్మి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. 'హనుమాన్' మేకర్స్ భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఎన్నో వాయిదాల తర్వాత ఇప్పుడు పనులు శరవేగంగా సాగుతుండటంతో.. ఈ సంక్రాంతికి సాయి దుర్గ తేజ్ ఎలాంటి 'సంబరాలు' చూపిస్తాడో చూడాలి!